

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శనివారం | 04 నవంబర్ 2023 | www.navatelangana.com

తెలంగాణ ద్రోహి జగ్గారెడ్డి

- కాంగ్రెస్, బీజేపీ ముసుగులో తెలంగాణ ద్రోహులు ఒక్కటయ్యారు
- ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

8లో...



అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రాలపై దాడులు

- 9 పెద్దవి, 14 చిన్న సిలిండర్లు స్వాధీనం
- ఇద్దరిపై కేసు నమోదు
- సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రుద్రారంలో ఘటన

8లో..



బీజేపీలో.. లుకలుకలు



- టికెట్ రాలేదని ఢిల్లీ వసంత్ వినూత్న నిరసన
- రాత్రంతా స్మశానంలో జాగరణ
- టికెట్ నాకొద్దన్న బాబుమోహన్ పేరు ప్రకటన
- ఫిరాయింపుదారులకే టికెట్లు.. పాత వాళ్లంతా అసమ్మతి
- టికెట్ ఇచ్చినా ప్రచారంలోకి దూకని వైనం
- దుబ్బాక, గజ్వేల్‌లోనూ ఎదురీతే



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జెండాల బలం తప్ప.. జనం బలంలేని బీజేపీని లుకలుకలు వేధిస్తున్నాయి. ఆయారాం గయారాంలు తప్ప ప్రజల్లో నిలబడి పనిచేసిన నాయకుల కొరత వెంటాడుతోంది. జంప్‌జిలానీల కోసం ఎదురు చూసినా ఫలితం దగ్గలేదు. టికెట్ వద్దు..మీ పార్టీ వద్దు బాబో అని చీదరించుకున్న మాజీ మంత్రి బాబుమోహన్‌కు అధిష్టానం మూడో జాబితాలో చోటు కల్పించింది. టికెట్ కోసం పార్టీలో చేరిన ఢిల్లీ వసంత్ ఏమో టికెట్ ఇవ్వలేదని అలిగి స్మశాన వాటికలో జాగరణ చేసి నిరసన వ్యక్తం చేశారు. సంగారెడ్డి, సిద్దిపేట, హుస్నాబాద్‌లో అభ్యర్థులే దొరకని పరిస్థితి. ఈటెల రాజేందర్ ముదిరాజ్ కార్డ్ పెద్దగా వర్కట్ కాకపోయే సరికి గజ్వేల్‌లోనూ ఢీలా పడుతున్నారు. అభ్యర్థుల్ని ప్రకటించిన చోట నిరాశకు గురైన నాయకులెవ్వరూ సహకరించే పరిస్థితి లేదని ఆ పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

వివరాలు 2లో

ఏసీబీకి చిక్కిన జూనియర్ అసిస్టెంట్

నవతెలంగాణ-కోహీర్



ఓ రైతు వద్ద లంచం తీసుకుంటూ కోహీర్ మండల జూనియర్ అసిస్టెంట్ రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఇందుకు సంబంధించి ఏసబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కోహీర్ మండలం కవేలి గ్రామానికి చెందిన గడ్డమీది రాజు అనే రైతుకు ఎకరా 20 గుంటలు భూమికి 2021కి ముందు వరకు రైతబంధు పడింది. అయితే 2021 తర్వాత రైతుబంధు పడకపోవడంతో కలెక్టరేట్, ఎమ్మార్వో కార్యాలయాలను సంప్రదించగా.. ఆ భూమి వక్ఫ్ బోర్డులో ఉందని అధికారులు తెలిపారు. దాంతో ఆ భూమికి సంబంధించి రికార్డులు కావాలని రైతు దరఖాస్తు పెట్టుకున్నాడు. అయితే ఈ రికార్డుల కోసం జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ రెడ్డి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దాంతో చేసేదేమిలేక ఆ రైతు రూ.4వేలు ఇచ్చేందుకు అంగీకరించాడు. ఈ క్రమంలో జహీరాబాద్‌లో కలిసి డబ్బులు ఇవ్వాలని శ్రీకాంత్‌రెడ్డి చెప్పగా.. బాధిత రైతు జహీరాబాద్ వెళ్లాడు. అప్పటికే అతడు ఏసీబీ అధికారులకు సమాచారం అందించాడు. దాంతో రైతు నుంచి జూనియర్ అసిస్టెంట్ రూ.4వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆయన్ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. డీఎస్పీ వెంట సీఐ వెంకట రాజాగౌడ్, రమేష్ తదితరులు ఉన్నారు.

ప్రజా వ్యతిరేక బూర్జువా పార్టీలను ఓడించాలి

ప్రజల గొంతుక 'సీపీఐ(ఎం)కు ఓటు వేయాలి



నవతెలంగాణ-పటాన్ చెరు

రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మతోన్మాద, బూర్జువా, ప్రజా వ్యతిరేక పార్టీలను ఓడించాలని.. కష్టజీవులు, కార్మికులకు అండగా నిలబడుతూ.. నిరంతరం కార్మిక, ప్రజా పోరాటాల నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) సుత్తి కొడవలి గుర్తుకే ఓటేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు పిలుపునిచ్చారు. పట్టణంలోని శ్రామిక భవన్‌లో శుక్రవారం జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని పార్టీ నిర్ణయించిందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల హడావిడి, పార్టీల ఆర్భాటాలు, డబ్బు మయం పంపిణీ జరుగుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. మతోన్మాద శక్తులు, పెట్టుబడిదారీ పార్టీలు ప్రజలకు మేలు చేయకపోగా కష్టజీవులను, కార్మికులను మరింత దిగజార్చే పద్ధతిలో

వివరాలు 2లో

తొలి రోజు ఏడు నామినేషన్లు దాఖలు

- సంగారెడ్డిలో 3, పటాన్‌చెరు, ఆందోల్‌లో ఒకరు
- గజ్వేల్‌లో ఇద్దరు నామినేషన్ దాఖలు
- సిద్దిపేటలో వంద నామినేషన్ పత్రాలు తీసుకెళ్లిన నిరుద్యోగులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి





నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం షురూ అయింది. తొలి రోజు పలువురు నామినేషన్లు దాఖలు చేసి బోణి కొట్టారు. సంగారెడ్డి జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు ఐదుగురు నామినేషన్ వేయగా సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఇద్దరు వేశారు. సిద్దిపేట నియోజకవర్గం నుంచి వంద మంది నిరుద్యోగులు నామినేషన్ పత్రాలను ఆర్‌ఓ నుంచి తీసుకెళ్లారు. మెదక్, నర్సాపూర్, దుబ్బాక, హుస్నాబాద్, నారాయణఖేడ్, జహీరాబాద్‌లో ఏ ఒక్కరూ నామినేషన్ వేయలేదు.

సంగారెడ్డి జిల్లాలో ఐదు నామినేషన్లు..

సంగారెడ్డి జిల్లాలో తొలి రోజు ఐదు నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గం నుంచి ముగ్గురు నామినేషన్ వేశారు. తెలంగాణ ప్రజాశక్తి పార్టీ నుంచి దొడ్ల వెంకటేశం, స్వతంత్ర అభ్యర్థులుగా తుమ్మలపల్లి పృద్వీరాజ్, పట్లోళ్ల సంతోష్‌రెడ్డి నామినేషన్లు వేశారు. పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా తొడేటి శ్రీకాంత్, అందోల్ ఎస్సీ

వివరాలు 2లో

హుస్నాబాద్ నామినేషన్ కేంద్రంలో సౌకర్యాల కరువు

- నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులు
- మీడియాను కూడా 100 మీటర్ల దూరంలోనే ఆపేసిన వైనం..

సీపీఎస్‌లో...

పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టండి

- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోకండి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లు చేరికలు

7లో...

ప్రజా వ్యతిరేక బూర్జువా పార్టీలను ఓడించాలి

(మొదటిపేజీ తరువాయి)

పాలన సాగిస్తున్నాయన్నారు. ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాల విధానాలపై సీపీఐ(ఎం) నిరంతరం పోరాటం చేస్తున్నదన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని కార్మికుల సమస్యల పైన, ఇండ్ల స్థలాల సమస్య పైన, భూ సమస్యల పైన, మెట్రో రైల్ కోసం ఇలా నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద నిరంతరం పార్టీ పోరాడిందన్నారు. కాబట్టి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో సుత్తి కొడవలి గుర్తుకే ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు, సీనియర్ నాయకులు మల్లికార్జున్, ఏరియా కమిటీ కార్యదర్శి నరసింహారెడ్డి, రాజయ్య, పాండురంగారెడ్డి, వాజిద్ అలీ, నాగేశ్వరరావు, జార్జ్, శ్రీనివాస్, పార్టీ ఏరియా కమిటీ సభ్యులు, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఖిజర్ యాఫైను బీఆర్ఎస్ లోకి ఆహ్వానించిన మంత్రి

నవతెలంగాణ-జహీరాబాద్



సామాజిక ఉద్యమకారుడు ఖిజర్ యాఫై సేవలు బీఆర్ఎస్ పార్టీకి ఎంతో అవసరమని.. పార్టీలోకి వచ్చి సేవలు అందించాలని మంత్రి హరీశ్‌రావు ఆహ్వానిం చారు. శుక్రవారం సాయంత్రం నియోజకవర్గ పరిధిలోని పస్తపూర్ వార్డులో గల ఖిజర్ యాఫై నూతన కార్యాలయానికి వచ్చి మంత్రి హరీశ్‌రావు, ఎంపీ బిబి పాటిల్‌లు ఆయనతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు, టీఎస్ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్లకు సామాజిక సేవకుడు ఖిజర్ యఫై బొకే, శాలువా కప్పి సత్కరించారు.

పోలీసు శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా పోలీసు శిక్షణా కేంద్రాన్ని ఎస్పీ చున్నూరి రూపేష్ శుక్రవారం ఉదయం సందర్శించారు. అక్కడి పరిసరాలు, గ్రౌండ్, బ్యారక్స్, క్లాస్ రూమ్స్, భోజనశాల ఏ విధంగా ఉన్నాయో పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. రానున్న ట్రైనీ పోలీసు కానిస్టేబుల్స్‌కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ఉండాలని.. ఏ క్షణంలో అయిన రిఫ్రెషింగ్/ బేసిక్ ట్రైనింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలన్నారు. డీటీసీ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. డీటీసీ సందర్శనలో ఎస్పీ వెంబడి డీటీసీ ప్రిన్సిపల్ అదనపు ఎస్పీ రాములు నాయక్, అసిస్టెంట్ డ్రిల్ ఇన్‌స్ట్రక్టర్ ఆర్ఐ హన్మిరెడ్డి, డీటీసీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ-ఝరాసంగం

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఈ విషయం శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి (52) అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన మహిళ ఝరాసంగం గ్రామంలోని ఓ గృహంలో హత్య చేసినట్టు మృతుని భార్య జగదేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భర్త గత మూడు రోజుల నుంచి ఇంటికిరాకపోవడంతో బంధువులు, స్నేహితులకు సమాచారం అందించినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె ఆందోళన చెంది కుటుంబ సభ్యులతో కలిసి అదే గ్రామానికి చెందిన మహిళ ఝరాసంగంలో అద్దెకు ఉంటున్న ఓ ఇంటిని పరిశీలించగా.. మృతుడు ఆ ఇంటిలో శవమై కనిపించాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని పంచనామ నిర్వహించి జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ హత్యకు సంబంధించి జిల్లా క్లూస్ టీం పరిశీలిస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

పాలస్తీనా- ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



పాలస్తీనా- ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని నిలిపివేయాలని, మతసామరస్యం నెలకొలాలని, పిల్లలు- సామాన్యుల ప్రాణాలు కాపాడాలని కోరుతూ స్థానిక ఐబీ నుండి కొత్త బస్టాండ్ వరకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్స్‌తో శుక్రవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు మాట్లాడుతూ.. యుద్ధం అన్ని విధాల నష్టదాయకమన్నారు. ఇప్పటివరకు పాలస్తీనా ప్రజలు 7 వేల మంది, ఇజ్రాయిల్ ప్రజలు 1400 మంది వరకు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంట్లో ముక్కుపచ్చలారని చిన్నారులు దాదాపుగా 4000 మంది ఉండడం హృదయ విధారకమన్నారు. ఇప్పటికైనా ఐక్యరాజ్యసమితి, వరల్డ్ బ్యాంక్, ఐఎంఎఫ్ ప్రపంచ దేశాలు, పౌర సమాజం స్పందించి ఈ యుద్ధాన్ని ఆపే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి సాయితేజ, అరుణశ్రీ, సింహాచలం, కృష్ణంరాజు, చందర్ రాథోడ్, నాయకులు నరేందర్, జగన్మోహన్, విజయానంద్, శంకర్, సుచరిత, రాము తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో లుకలుకలు

మొదటిపేజీ తరువాయి

మీ టికెటొద్దు.. పార్టీ వద్దు అన్నా ఆయనకే టికెట్

మాజీ మంత్రి బాబుమోహన్ బీజేపీలో విచిత్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అందోల్ నుంచి మూడు సార్లు గెలిచిన ఆయన మంత్రిగా పనిచేశారు. గత ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసిన ఆయన ఈ సారి పోటీకి సిద్ధపడ్డారు. అధిష్టానం మాత్రం ఆయన పేరు మొదటి జాబితాలో ప్రకటించలేదు. బాబుమోహన్‌కు కాకుండా ఆయన కుమారుడైన ఉదయ్‌కుమార్‌కు టికెట్ ఇవ్వాలని పార్టీ చూసింది. దీంతో సోషల్ మీడియాలో టికెట్ కోసం 'కొడుకుతో పోరాడుతున్న తండ్రి' అంటూ ట్రోలింగ్ చేశారు. కలత చెందిన బాబుమోహన్ మీడియా సమావేశం పెట్టి బీజేపీకి రాంరాం చెప్పారు. రాష్ట్ర నాయకత్వం తనను అవమానపరిచిందంటూ దుయ్యబట్టారు. బీజేపీ టికెట్ నాకు వద్దు... ఈ ఎన్నికల్లో పోటీయే చేయబోనంటూ స్పష్టం చేశారు. రాజకీయాలకు రాంరాం చెప్పారు. కానీ..! అధిష్టానం మూడో జాబితాలో అందోల్ టికెట్ బాబుమోహన్‌కు కేటాయించింది. ఇంతకు ఆయన పోటీ చేస్తారా..? కొడుకును బరిలోకి దించుతారా..? అనేది స్పష్టతలేదు. బాలయ్య సైతం టికెట్ కోసం ప్రయత్నించినా ఫలితం దక్కనందున బాబుమోహన్‌కు సహకరించకపోవచ్చంటున్నారు.

టికెట్ ఇవ్వలేదని స్మశానంలో నిద్ర నిరసన..

ఎస్సీ రిజర్వుడ్ స్థానమైన జహీరాబాద్ టికెట్ ఆశించిన ఢిల్లీ వసంత్ బీజేపీ అధిష్టానికి వ్యతిరేకంగా వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. గురువారం రాత్రి ఎల్గోయి గ్రామ సమీపంలో స్మనాసం వద్ద నిద్రచేసి నిరసన తెలిపారు. ఢిల్లీ వసంత్‌కు చెర్కు రైతుల సమస్యలపై పోరాడిన వ్యక్తిగా పేరుంది. ఆయన ఇటీవలే బీఆర్ఎస్‌లో చేరి టికెట్ కోసం ప్రయత్నించారు. సిట్టింగ్‌లకే టికెట్ ఇవ్వడంతో ఆ పార్టీ నుంచి బయటికి వచ్చి బీజేపీలో చేరారు. టికెట్ వస్తుందన్న నమ్మకంతో ఉన్న ఆయనకు మూడో జాబితాలో నిరాస ఎదురైంది. దీంతో నమ్మించి మోసం చేశారంటూ తన ఆవేదనను సమాజానికి తెలిపేందుకు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. అప్పట్లో ఎల్గోయి గ్రామానికి చెందిన చెర్కు రైతు చాకలి దశరథ ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన సమాధి వద్ద వసంత్ నిద్ర, జాగరణ చేసి నిరసన తెలిపారు. కాంగ్రెస్ నుంచి ఇటీవలే బీజేపీలో చేరిన రామచంద్రంకు టికెట్ ఇచ్చారు. దీంతో ఢిల్లీ వసంత్ అసమ్మతి గళం వినిపిస్తున్నారు.

ఫిరాయింపుదారులకే టికెట్లు

పార్టీ పిరాయించి వచ్చిన వాళ్లకే టికెట్లు ఇస్తుండడంతో బీజేపీలో విభేధాలు రోడ్డుకెక్కుతున్నాయి. నర్సాపూర్ టికెట్‌ను బీఆర్ఎస్ నుంచి వచ్చిన నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్‌కు ఇచ్చారు. టికెట్ ఆశించిన బీజేపీ పాత నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మెదక్ టికెట్‌ను సైతం బీఆర్ఎస్ నుంచి వచ్చిన పంజ విజయకుమార్‌కు ఇచ్చారు. దీంతో పాత నాయకత్వం సహకరించడానికి ఇష్టపడట్లేదు. పటాన్‌చెరు టికెట్ సైతం పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్‌కు ఇవ్వడంతో మొదటి నుంచి పనిచేస్తున్న అంజిరెడ్డి, శ్రీకాంత్ గౌడ్ మరికొందరు ఆశావాహులు అసమ్మతిగా ఉన్నారు. సంగారెడ్డిలోనూ బీఆర్ఎస్ నుంచి వచ్చిన పులిమామిడి రాజుకు ఇవ్వాలని చూస్తుండడంతో బీజేపీ నాయకులు శివరాజ్ పాటిల్ ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి బీఆర్ఎస్‌లో చేరారు. సంగారెడ్డిలో అరడజన్ మంది వరకు టికెట్ ఆశించి ఎంత ప్రయత్నించినా అవకాశంరాదని గమనించి ఒక్కొక్కరుగా పార్టీ నుంచి జారుకుంటున్నారు. రాజుకు ఇస్తే బీజేపీ రాష్ట్ర నాయకుడైన దేశ్‌పాండే తిరుగుబాటు చేసే అవకాశంలేకపోలేదు. సిద్దిపేట, సంగారెడ్డి, హుస్నాబాద్‌లో ఇప్పటికీ అభ్యర్థుల్ని ప్రకటించలేదు.

దుబ్బాక, గజ్వేల్‌లో ఎదురీతే..

దుబ్బాకలో సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఎన్నికల ప్రచారంలో ఎదురీదుతున్నారు. గత ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలేవీ అమలు కాలేదు. కేంద్రం నుంచి నిధులు తేలేదు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఇంచార్జీ పెట్టి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన బీఆర్ఎస్ ఆయన్నే అసెంబ్లీ బరిలోకి దించింది. మరో పక్క కాంగ్రెస్ అభ్యర్థి చెర్కు శ్రీనివాసరెడ్డి సైతం బలమైన అభ్యర్థి కావడంతో బీజేపీ అభ్యర్థి ఎదురీదుతున్నారనే చర్చ ఉంది. గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌పై పోటీకి సై అంటూ సవాల్ విరిసిన ఈటల రాజేందర్ సైతం ఏటికి ఎదురీదుతున్నట్లు ఆ పార్టీ క్యాడర్ చెబుతోంది. గజ్వేల్ నియోజకవర్గంలో బీజేపీకి సంస్థాగతమైన నిర్మాణం, ఓటు బ్యాంకులేదు. కేవలం ముదిరాజ్ సామాజిక వర్గం ఓటు బ్యాంకును ఆకర్షించేందుకే గజ్వేల్‌లో ఈటెల పోటీ చేస్తున్నారనే చర్చ ఉంది. మరో పక్క ముదిరాజ్ నాయకత్వం కాసాని జ్ఞానేశ్వర్ బీఆర్ఎస్‌లో చేరారు. పట్నం మాణిక్యం, టీఎన్జీఓ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ బీఆర్ఎస్‌లో యాక్టీవ్‌గా ఉన్నారు. నీలం మధు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఈటెల రాజేందర్ ముదిరాజ్ కార్డు వర్కట్ కాకపోవడంతో గజ్వేల్‌లో బీజేపీ పెద్దగా పుంజుకోలేకపోతుంది.

తొలిరోజు ఏడు నామినేషన్లు దాఖలు

మొదటిపేజీ తరువాయి





నియోజకవర్గం నుంచి గైని కృష్ణ నామినేషన్ వేశారు. మూడు నియోజకవర్గాల నుంచి ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు.

సిద్దిపేటలో వంద నామినేషన్లు తీసుకున్న నిరుద్యోగులు

సిద్దిపేట నియోజకవర్గం నుంచి నామినేషన్లు వేసేందుకు తొలి రోజున వంద మంది నిరుద్యోగులు ఎన్నిక అధికారి నుంచి వంద నామినేషన్ పత్రాలను తీసుకెళ్లారు. వీరంతా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నామినేషన్లు వేయనున్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేశారు. రాజన్, సుమన్ అనే అభ్యర్థులు తొలి రోజు నామినేషన్ దాఖలు చేశారు. దుబ్బాక, హుస్నాబాద్, మెదక్, నర్సాపూర్, నారాయణఖేడ్, జహీరాబాద్ నియోజకవర్గాల్లో మొదటి రోజు ఏ ఒక్కరూ నామినేషన్ వేసేందుకు ఆసక్తి చూపలేదు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలో 11 నియోజకవర్గ కేంద్రాల్లో నామినేషన్లు స్వీకరించేందుకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు అందుబాటులో ఉన్నారు.

'ఆరు గ్యారెంటీ'లతో బీఆర్ఎస్‌లో గుబులు

- పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు
- ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం
- ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గారెడ్డి కూతురు జయారెడ్డి

నవతెలంగాణ-కొండాపూర్



కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలతో బీఆర్ఎస్ నాయకుల్లో గుండెల్లో గుబులు మొదలైందని సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గారెడ్డి కూతురు జయారెడ్డి అన్నారు. మండలంలో ఆమె శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి.. ఇంటింటికీ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మేనీఫెస్టోను బీఆర్ఎస్ కాపీ కొట్టిందని ఎద్దేవా చేశారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి అనేది ఎక్కడా కనిపించడం లేదన్నారు. ఒక్కరికి కూడా డబుల్ ఇండ్లు, దళితబంధు ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే తక్షణ మే ఆరు గ్యారెంటీలను అమ లు చేస్తామన్నారు. సంగారెడ్డిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా మన్నారు. మహిళలకు నెలకు రూ.2500, పేద కుటుంబానికి రూ.500లకే గ్యాస్ సిలిం డర్ అందజేస్తామ న్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారారూ.10 లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తామన్నారు. ఏడాదికి రూ.15,000 రైతుబంధు అంద జేస్తామన్నారు. వేలు అందజేస్తామని అన్నారు. కాబట్టి చేయి గుర్తుకే ఓటు వేసి తన తండ్రిని అధి క మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండ లాధ్యక్షుడు ప్రభు, ఎంపీపీ మనోజ్‌రెడ్డి,ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, సదాశివపేట మార్కెట్ కమి టీ చైర్మెన్ కృపకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ సునీల్,వెంకటేశం, మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, చంద్రం, గోపాల్, నగేష్ పాల్గొన్నారు.



డీసీసీబీ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

డీసీసీబీ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మురళి కృష్ణ

నవతెలంగాణ-పుల్కల్

మండల కేంద్రంలో ఉన్న డీసీసీబీ బ్యాంకు సేవలను ప్రతి ఒక్క ఖాదదారులు సద్వినియోగం చేసుకొని అధిక లాభాలు పొందాలని బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మురళి కృష్ణ అన్నారు. మండల పరిధిలోని ముద్దాయిపేట గ్రామంలో శుక్రవారం పర్యటించి.. బ్యాంకు అందిస్తున్న సేవలపై ప్రజ లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ బ్యాంకులో పీఎంజేజేవై పథకం కింద 18 నుంచి 50 ఏండ్ల లోపు వారు ఏడాదికి రూ.436తో ఒక్కసారి ఇన్సూరెన్స్ చెల్లిస్తే.. వారికి కేంద్ర ప్రభుత్వం జన సురక్షిత పథకం కింద అకాల మరణానికి రెండు లక్షలు అందిస్తా రన్నారు. అంతే కాకుండా పీఎంఎస్‌బీవై పథకం కింద 18 70 ఏండ్ల వరకు ఉన్నవారు రూ.20 చెల్లిస్తే.. అనివార్య కారణాలతో, ఏదైనా ప్రమా దంలో చనిపోతే వారి కుటుంబానికి రెండు లక్షల చెల్లిస్తారన్నారు. ఈ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లింపులను బ్యాంకు ఖాతాల నుంచే ఏడాదికి ఒక్కసారి మాత్రమే తీసుకుంటామన్నారు. కాబట్టి ఖాతాదా రులు క్రమం తప్పకుండా ప్రతీయేడు తమ ఇన్సూరెన్స్‌ను రెన్యువల్ చేసుకోవాలన్నారు. ఇందులో ఎలాంటి మోసాలు జరిగినా.. తమ డీసీసీబీ బ్యాంకు పూర్తి బాధ్యత వహిస్తుంద న్నారు. కావున ఈ అవకాశాన్ని ఖాతాదారులందరూ సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ స్టాఫ్ అసిస్టెంట్ ప్రశాంత్, పుల్కల్ ఎంపీటీసీ శ్రీని వాస్ చారి, బ్యాంకు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం

ముఖ్య అతిథిగా హాజరుకానున్న హెూం మంత్రి మైమూద్ అలీ

నవ తెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణంలోని కంజర్ల శంకర్ యాదవ్ కళ్యాణ మండపంలో శనివారం ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహీం మొద్దీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హబీబ్ ఖాన్‌లు తెలిపారు. శుక్రవారం వారు నర్సాపూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశానికి రాష్ట్ర హెూం శాఖ మంత్రి మైమూద్ అలీ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, బీఆర్ఎస్ నాయకులు శశిధర్ రెడ్డి, ముస్లిం మైనార్టీలు అజ్మత్ అలీ, షేక్ హుస్సేన్, ఇబ్రహీం, మహమ్మద్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డిని గెలిపించుకుంటాం



నవతెలంగాణ-వెల్దుర్తి

జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆ పార్టీ శ్రేణులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో ఎలాంటి గ్రూపు తగాదాలు లేవన్నారు. అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రతి గడపగడపకు తిరిగి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను తెలియజేస్తామన్నారు.

ప్రజల బతుకులు మారడం లేదు

స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి చేకూర్తి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి

నాయకులు పార్టీలు మారడమే తప్ప ప్రజల బతుకులు మాత్రం మారడం లేదని నర్సాపూర్ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి చేకుర్తి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భవించిన అనంతరం ప్రజల బతుకులు అగమ్య గోచరంగా తయారయ్యాయన్నారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ప్రజలతో మమేకమై ఎన్నారై ప్రోత్సాహంతో గ్రామ గ్రామాన స్వయం ఉపాధి కల్పనలో మమేకమై యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని ఆయన తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటున్న తనకు సబ్బండ వర్గాల ప్రజలు ఆదరించి ఆక్కున చేర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఎక్కడ ?

నవతెలంగాణ-చిలిపిచేడ్



బీసీ బిడ్డను ఆశీర్వదించండి మనకు జన బలముంది వాళ్లకు ధన బలం ఉందని నర్సాపూర్ బీజేపీ అభ్యర్థి మురళి యాదవ్ అన్నారు. మండలంలోని చిట్కుల్ చాముండేశ్వరి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి చిట్కుల్, భద్రియ్య తాండ, గౌతాపూర్, టొప్య, గన్యతాండ, మలక్క చేర్వు తండా, చండూర్, చిలిపిచేడ్, ఫైజాబాద్, బండపోతగల్, అజ్జమర్రి, గంగారం, జగ్గంపేట్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రధాని బీసీలకు ముఖ్యమంత్రి చేస్తానన్నాడు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చేయలే, దళిత బంధు ఇయ్యలే డబల్ బెడ్ రూమ్‌లు రాలేవన్నారు. అన్ని కాగితాలే కప్పుకొని ఉన్న ఇండ్లు ఉన్నాయన్నారు. కాంగ్రెస్, బీఅర్ఎస్ అగ్రవర్ణాల రెడ్డిలకే టికెట్ ఇచ్చారని, మోడీ నాయకత్వంలో బీజేపీ నుంచి బీసీ బిడ్డగా మీ ముందుకు వచ్చానని ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం ఇన్‌చార్జి రాజేందర్, మండల పార్టీ అధ్యక్షుడు దశరథ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, జిల్లా నాయకుడు నాగేష్, యాదగిరి, రవి, నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ దేశానికే దిక్సూచి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో దేశానికే రాష్ట్రం దిక్సూచిగా మారిందని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ఆద్వర్యంలో మండల ఎన్నికల ఇంచార్జ్ మాజీ టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పన్యాల భూపతిరెడ్డి, మాజీ తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలంటే రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ సర్పంచ్ జక్కిడి నరెందర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు డి నరేష్‌ముదిరాజ్, మాజీ ఎంపీటీసి నాయిని లక్ష్మి నర్సింలుగౌడ్, ఉద్యమ నాయకులు మాలోతు మంగ్యానాయక్, సర్పంచ్ నాగభూషణం, ఉదయ్ రంజన్‌గౌడ్‌ల పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ మాయమాటలకు మోసపోవద్దు

నవతెలంగాణ- కౌడిపల్లి



బీజేపీ, కాంగ్రెస్ మాయమాటలకు మోసపోవద్దని నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రజలను సూచించారు. మండలంలోని తునికి నల్ల పోచమ్మ ఆలయంలో శుక్రవారం మొదటి రోజు ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసిప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల లావాణి భూములను ప్రభుత్వం వచ్చాక పట్టాలు చేస్తామని, స్థలం ఉన్నవారికి ఐదు లక్షలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తామని,18 ఏళ్ల నుంచి 57 సంవత్సరాల మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి ఒక్కరికి నెలకు 3వేలు ఇస్తామన్నారు. రైతుబంధు, రైతు బీమా పెంచుతూ భూమిలేని వారికి 5 లక్షల బీమా సౌకర్యం కల్పించడంతోపాటు 400కే సిలిండర్ అందజేస్తామన్నారు. ఆరోగ్య లక్ష్మి 15 లక్షలకు పెంచడంతోపాటు అన్ని పథకాలు పెంచుతూ పేదలకు అండగా ఉంటామన్నారు. ఇప్పటికే 80 రుణమాఫీ జరిగిందని రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాలో జమ అవుతాయి అన్నారు. మొదటి రోజు తునికి, హరిచంద్ తాండ, ముత్రాజ్ పల్లి, రాజిపేట్, వెంకటాపూర్, వెంకట్రావుపేట్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. తండాలలో ఎనిమిది రోజులుగా తాగడానికి నీళ్లు రావడం లేదని, ఎన్నికలు రాగానే వచ్చారా అంటూ తాండావాసులు బీఆర్ఎస్ నాయకులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, జెడ్పిటిసి కవిత, సర్పంచ్ల పురం మండల అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర రెడ్డి రాష్ట్ర నాయకులు నరసింహ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు గుంజరి ప్రవీణ్, వైస్ ఎంపీపీ నవీన్ కుమార్, బాన్సువాడ మధుసూదన్ రెడ్డి, మైపాల్ రెడ్డి, మహ్మద్ నగర్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, నవీన్ రావు, సంతోష్ రెడ్డి, దొంతుల దుర్గయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, ఎల్లం, మండల పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్, మాజీ సర్పంచ్ సాయ గౌడ్, తునికి సర్పంచ్ సాయిలు, సంజీవ్, లక్య నాయి కోటి శ్యాంసుందర్, కాంతారావు, నాయికోటి లింగం, నగ్సన్ పల్లి సర్పంచ్ ఎల్లం, కొండల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

స్మశానవాటికలో ఢిల్లీ వసంత్ జాగరణ

తనను రాజకీయంగా సమాధి చేసిన జహీరాబాద్ అస్తిత్వాన్ని కాపాడుతా

చెరుకు రైతు సమాధి వద్ద రాత్రంతా నిద్రహరాలు

పెద్దఎత్తున సంఘీభావం తెలిపిన గ్రామస్తులు

నవతెలంగాణ - ఝరాసంగం



చెరుకు రైతుల సమస్యల పరిష్కారపరంగా గాని, జహీరాబాద్ యొక్క అస్తిత్వం కాపాడేపరంగాగాని, లేదా వ్యక్తిగతంగా తన యొక్క రాజకీయ భవిష్యత్తు సమాధి చేసినందుకు చాకలి దశరథ్ కు, ఢిల్లీ వసంత్‌కు ఏం తేడా లేదని సామాజిక ఉద్యమకారుడు, జాతీయ రైతు నాయకుడు ఢిల్లీ వసంత్ అన్నారు. ప్రస్తుతం ఆయన చనిపోయారు.. కానీ నేను బ్రతికి కూడా చనిపోయానని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం రాత్రి సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని ఎల్గోయి గ్రామానికి చెందిన చెరుకు రైతు చాకలి.దశరథ్ సమాధి వద్ద స్మశానంలో నిద్రించి వినూత్న నిరసన తెలిపారు. రాత్రంతా నిద్రహారాలు లేకుండా స్మశానం లోనే జాగరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ వ్యవస్థ యొక్క రాజకీయ పార్టీల దుర్మార్గం వల్ల తమ జీవితాలని సమాధి చేశాయన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక రైతుల కోసం ఆనాటి పరిస్థితులకు భిన్నంగా నేడు ఎలాంటి మార్పు జరగలేదని మండిపడ్డారు. ఇలాంటి దుర్మార్గమైన వ్యవస్థ కోసం, వ్యవస్థలో మార్పు కోసం ప్రయత్నం చేయాలన్నారు. ఇలాంటి పరిస్థితులలో జహీరాబాద్ యొక్క అస్తిత్వాన్ని కాపాడడమే తన పరమధర్మమని పేర్కొన్నారు. ప్రస్తుతం జహీరాబాద్ లో చెరుకు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, వారికి దిక్కు.. దివానా! లేకుండా పోయిందన్నారు. చెరుకు రైతుల బకాయిలు ఇవ్వకుండా నేడు రైతులకు ఓట్లు అడగటానికి వచ్చే రాజకీయ నాయకులకు ప్రజలు అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా నాయకులు, గ్రామస్తులు ఆయనకు సంఘీభావం తెలిపారు.

జాతీయ నాయకుడు వంశీ చంద్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

నవ తెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి విషయంలో వివక్షత చూపి తనకు అనుకూలమైన వ్యక్తికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చినందుకుగాను నర్సాపూర్ అసమ్మతి నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు శుక్రవారం ఏఐసిసి కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. టికెట్ విషయంలో వంశీ చంద్ రెడ్డి తన సమీప బంధువైన ఆవుల రాజిరెడ్డికి ఇచ్చాడని పేర్కొన్నారు. సునీత రెడ్డి కోవర్ట్ అయినా ఆవుల రాజిరెడ్డికి నర్సాపూర్ కాంగ్రెస్ టికెట్ ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థిని మార్చివేసి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేసిన వారికి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల. రాజిరెడ్డి ఏఐసీసీ జాతీయ నాయకుడు వంశీ చందర్ రెడ్డికి ముడుపులు ముట్ట చెప్పి నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ పొందాడని వారు ఆరోపించారు. మరో వ్యక్తికి అవకాశం ఇచ్చి రెబల్ అభ్యర్థిగా నిలుపుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, రుస్తుంపేట్ సర్పంచ్ విజయభాస్కర రాజు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్, మండల మైనార్టీ అధ్యక్షుడు అజ్మత్ , ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్, ఎన్ఎస్ యు ఐ, నాయకులు భరత్ గౌడ్, ఉదయ్ కుమార్, నర్సింగరావు, నరేష్ , భోగ శంకర్ రవి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే దేశాభివృద్ధి

రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



దేశంలో ఎక్కడాలేని విదంగా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర మాజీ తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తూప్రాన్ మండలంలోని దాతర్‌పల్లి, గుండ్రెడ్డిపల్లి గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజక వర్గంలో మనం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని ముందు నియోజక వర్గం గతంలో ఎన్నడూ లేని విదంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలతో ముందుకు వెలుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలవాలని సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే బీఆర్ఎస్‌కే ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మండల పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కావేరిగారి భగవాన్‌రెడ్డి, రైతు బందు మండల కోఆర్డినేటర్ గొల్లపల్లి సురెందర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు బసన్నగారి సత్యనారాయణగౌడ్, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు హరీష్‌గౌడ్, సత్యనారాయణగౌడ్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేందాద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ-నిజాంపేట



మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో శుక్రవారం ఎంపీడీవో జగదీశ్వర్, ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. వర్షాకాలం పంట కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సతీష్ సూచించారు. అనంతరం వెటర్నరీ, విద్యుత్, మిషన్ భగీరథ, వైద్య శాఖల అధికారులు వారి శాఖల వివరాలు సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ అందే ఇందిరా, ఎంపీడీఓ జూనియర్ అసిస్టెంట్ వినయ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అమర సేనా రెడ్డి, సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి, అందే కొండల్ రెడ్డి, సర్పంచులు అనిల్, అరుణ్, చంద్రవర్ధిని, ఎంపిటిసి లహరిరెడ్డి, సురేష్, భాగ్యలక్ష్మి, లలిత, కో ఆప్షన్ గౌస్, మిషన్ భగీరథ ఎఈ బిక్షపతి, ఐసిడిఎస్ లక్ష్మి, వెటర్నరీ డాక్టర్ సుధాకర్, విద్యుత్ ఏఈ గణేష్, వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

మెడిసిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని శేరి పల్లి గ్రామంలో మెడిసిటి హాస్పిటల్స్, మేడ్చల్ శాఖా ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో బీపీ, షుగర్, కంటి సమస్యలు, ఈఎన్టీ, వరిబీజం, బీజకుట్టు, కనతులు, థైరాయిడ్, స్త్రీల సమస్యలు, కీళ్ల నొప్పులు, శ్వాస సమస్యలు వంటి సమస్యలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. శిబిరంలో ఔట్ పేషంట్ గా 190 మందికి షుగర్, బీపీ పరీక్షలు జరపగా, శస్త్ర చికిత్స అవసరం ఉన్న 45 మందికి త్వరలో మెడిసిటి ఆసుపత్రి కి తరలించి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని శిబిరం నిర్వహించిన వైద్యులు తెలిపారు. డాక్టర్లు శ్రీజ, శ్రీనిషిక, కౌశిక్ రాథోడ్, రాకేష్, మార్కెటింగ్ సిబ్బంది సంజయ్, నాగార్జున, రాజు లో శిబిరం నిర్వహించగా గ్రామ సర్పంచ్ చేప్యాల మల్లేశం, ఉప సర్పంచ్ భాగ్యలక్ష్మి రమేష్, వార్డు సభ్యులు నర్సా గౌడ్, సుశీల మల్లేశం, స్వామి గౌడ్, నాగరాజు, గిరిలతో పాటు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

ముదిరాజ్ బిడ్డకు అసెంబ్లీ సీటు కేటాయింపు పట్ల హర్షం

నవతెలంగాణ -పాపన్నపేట

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మెదక్ నియోజక వర్గం నుంచి ముదిరాజ్ బిడ్డ పంజా విజయ్ కుమార్‌కు సీటు కేటాయించడం పట్ల మెదక్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జనాభాలో 52శాతం కలిగిన బీసీలను గుర్తించి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సీటు కేటాయించడం ముదిరాజ్ ల పోరాట కృషి ఫలితమేనన్నారు.ఈ ఎన్నికల్లో నియోజవర్గంలో ఉన్న ప్రతీ ముదిరాజ్ కుల సోదరులందరు కలిసి కట్టుగా పనిచేసి పంజా విజయ్ గెలుపుకోసం అహర్నిశలు కృషి చేయాలని ఆయన కోరారు. బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో బీసీ ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ప్రధాని మోడీ కల్పించారని, ఒక వేళ విజయ్ కుమార్ గెలిస్తే మంత్రి అయ్యే అవకాశముందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఏదిఏమైనప్పటి పంజావిజయ్ కుమార్ గెలుపే లక్ష్యంగా ముదిరాజ్ సోదరులమంతా ఓకే తాటి పైకి వచ్చి విజయ్‌కుమార్ విజయానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

నవతెలంగాణ

వ్యయ పరిశీలకుడిగా సంజయ్ కుమార్



నవతెలంగాణ-మెదక్

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2007 బ్యాచ్‌కు చెందిన సంజయ్ కుమార్ ఐఆర్ఎస్ మెదక్, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు వ్యయపరిశీలకునిగా నియమించారని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. గురువారం రాత్రి మెదక్‌కు చేరుకున్న వ్యయ పరిశీలకుడు మొదటి పర్యటన 03 నుంచి 05వ తేదీ వరకు ఉంటుందని, రెండవ పర్యటన 09వ తేదీ నుంచి పోలింగ్ పూర్తి అయ్యేవరకు ఉంటుందని తెలిపారు. వ్యయ పరిశీలకుడు ఐబి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, సూట్ నెంబర్1లో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సాధారణ ఎన్నికలు-2023 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి వ్యయ సంబంధిత విషయాలపై ఏదైనా ఫిర్యాదులు ఉంటే ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రతిరోజు సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య సంజయ్‌కుమార్‌ను కలవవచ్చని తెలిపారు. అధికారిక సెల్ ఫోన్ 9177030321 నంబరును అందజేశారు. ఆయనకు జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ కృష్ణమూర్తిని లైజన్ ఆఫీసర్‌గా నియమించినట్టు తెలిపారు. లైజన్ ఆఫీసర్ ఫోన్ నెంబర్ 9885656636లో సంప్రదించాలని సూచించారు.

జాతీయ పోటీలకు టెక్నికల్ అఫీషియల్‌గా తోట సతీష్



నవతెలంగాణ-సిద్దిపేట

గోవా రాష్ట్రంలో జరుగనున్న 37వ జాతీయ క్రీడా పోటీలలో యోగా విభాగంలో టెక్నికల్ అఫీషియల్‌గా యోగ శిక్షకులు తోట సతీష్ ఎంపియ్యారని రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్ తెలిపారు. శుక్రవారం సతీష్ మాట్లాడుతూ ఈ పోటీలు గోవా రాష్ట్రంలోని పంజిమ్‌లో 4 నుంచి 9వ తేది వరకు జరుగునని తెలిపారు. భారత ప్రభుత్వం, ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు క్రీడలు గోవా రాష్ట్రంలో జరుగుతున్నాయని, అందులో భాగంగా యోగ పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. యోగా వల్ల సమస్త అనారోగ్యాలు నయమవుతాయన్నారు. అన్ని రంగాల్లో ప్రత్యేకత చాటుకుంటున్న సిద్దిపేట జిల్లాను యోగా రంగంలో జాతీయస్థాయి కీర్తిని ఇనుమడింపచేయడానికి కృషి చేస్తానన్నారు.

పదో తరగతి వార్షిక పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదల

● జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

2023-24 విద్యా సవత్సరానికి గాను పదో తరగతి వార్షిక పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదలైందని ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 17 వరకు ఫీజు చెల్లించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో పది చదువుతున్న విద్యార్థుల వార్షిక పరీక్షల ఫీజు ఆన్‌లైన్ ఛాలాన్ ద్వారా చెల్లించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. నవంబర్ 17 లోపు విద్యార్థులు ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబర్ 1 వరకు, రూ.200తో డిసెంబర్ 11, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 20వ వరకు ఫీజు చెల్లించవచ్చున్నారు. రెగ్యులర్ విద్యార్థులు రూ.25, మూడు సబ్జెక్టులు, అంత కంటే తక్కువ సబ్జెక్టులు ఫెయిలైన వారు రూ.110, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులు ఫెయిలైన వారు రూ.125, వొకేషనల్ విద్యార్థులు రూ.125తో పాటు, రూ.60 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగ విద్యార్థుల డేటా ఆన్లైన్లో సమర్పించవలెనని, ఆన్లైన్లో విద్యార్థుల డేటాను అప్లోడ్ చేసిన తర్వాత పాఠశాల లాగిన్‌లో ఛలాన్ రూపొందించబడుతుందని, పరీక్ష రుసుము చెల్లింపు కోసం అదే చలాన్‌ను ఉపయోగించాలని, ఇతర మాన్యువల్/సైబర్ చలాన్లు అంగీకరించబడవని తెలిపారు.

సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

జిల్లా వ్యాప్తంగా ఈ వానాకాలం సీజన్‌లో పండించిన పత్తిని ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ద్వారా కొనుగోలు చేయాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పీడీచేడ్ రోడ్డులో ఉన్న సాయి బాలాజీ కాటన్ మిల్‌ను ఆయన సందర్శించి మాట్లాడుతూ జిల్లాలో 23 జిన్నింగ్ మిల్లులున్న 9 చోట్ల కాటన్ సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తానని చెప్పినప్పటికి ఇప్పటి వరకు కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్‌లో 1.09 లక్షల ఎకరాల్లో పత్తి పంటను సాగుచేశారు. దాదాపు 10 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందనే అంచనా ఉంది కాబట్టి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ.7,020గా ప్రకటించిందని అయితే తక్కువ ధరకు దళారులకు అమ్మి మోసపోవద్దని, సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుంటే రైతులు నష్టపోకుండా ఉంటారన్నారు.

మొదటి రోజు పడని నామినేషన్‌లు

● రిటర్నింగ్ కార్యాలయం వద్ద గట్టి బందోబస్తు



నవతెలంగాణ-సిద్దిపేట

అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికలలో మొదటి రోజు నామినేషన్లు ఎవరు వేయలేదు. సిద్దిపేట ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించడానికి రిటర్నింగ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. కాగా కార్యాలయానికి వంద మీటర్ల దూరంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను దారి మళ్లించారు. రిటర్నింగ్ కార్యాలయం వద్ద 144 సెక్షన్‌ను పోలీసులు అమలు చేస్తున్నారు. భారీకేడ్లను ఏర్పాటు చేశారు. నేటి నుంచి 10వ తేది వరకు నామినేషన్ వేయడానికి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. మొదటి రోజున ఎలాంటి నామినేషన్లను స్వతంత్ర అభ్యర్థులు కానీ, రాజకీయ పార్టీ నాయకులు కానీ సమర్పించలేదు.

రూల్స్ పాటించాలంటున్న అధికారులు

ఈసారి ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం సూచించిన నియమాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు చెబుతున్నారు. ఎన్నికలలో



పోటీ చేసే అభ్యర్థుల అపిడ వీట్‌ను నోటీస్ బోర్డులో పెట్టనున్నట్లు తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులు వారిపై ఉన్న కేసులు, ఎఫ్ఐఆర్ లు, కోర్టుల్లో గతంలో పడ్డ శిక్షలు కానీ, ప్రస్తుతం నడుస్తున్న కేసుల గురించి వివిధ దినపత్రికలలో, ఎలక్ట్రానిక్ ఛానల్‌లో తప్పనిసరిగా మూడుసార్లు ప్రచురింప చేయాలన్నారు. రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ వేసే వారికి అభ్యర్థితో మరో నలుగురు వ్యక్తులు వెళ్లడానికి అవకాశం ఉంటుందని, మూడు వాహనాలకు మించి రిటర్నింగ్ కార్యాలయానికి అనుమతించరని అధికారులు సూచిస్తున్నారు. సువిధ పోర్టల్ ద్వారా తమకు కావలసిన వాటి గురించి అనుమతులు పొందాలని అభ్యర్థులకు సూచిస్తున్నారు.

ముమ్మాటికీ బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే



నవతెలంగాణ-జహీరాబాద్

ముమ్మాటికీ బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే నని కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెం టు ఇన్‌చార్జ్ డాక్టర్ ఉజ్వలరెడ్డి అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాల యంలో సీనియర్ నాయకులు హను మంతురావు పాటిల్, అశోకప్పారావు, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, జి.భాస్కర్ యాదవ్, అనంత నవీన్ కుమార్‌లతో కలిసి శుక్రవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒక్కటేనని.. కానీ తాము వేర్వేరు అని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. రెండు పార్టీలు కుమ్మక్కై కేవలం అధికారమే లక్ష్యంగా అడ్డదారులు తొక్కుతూ.. కాంగ్రెస్ పార్టీ బలమైన నాయకులపై ఐటి దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. జహీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అండదండగా ఉన్న జహీరాబాద్ ఎంపీపీ గిరిధర్ రెడ్డి పై ఐటి సోదాలు చేయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం హేయనీయమన్నారు. త్వరలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని.. వారందరికీ రిటర్న్ గిఫ్ట్ ఇస్తామన్నారు. రెండు పార్టీలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా. ఈ సెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమన్నారు.

హుస్నాబాద్ నామినేషన్ కేంద్రంలో సౌకర్యాల కరువు

● నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌ల స్వీకరణ కేంద్రమైన ఐఓసీ కార్యాలయం వద్ద సరైన సౌకర్యాలు లేక ప్రజా ప్రతినిధులు అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐఓసి కార్యాలయానికి 100 మీటర్ల దూరం నుంచి అభ్యర్థులతో కొంతమందిని అనుమతిస్తారు. నామినేషన్ వేసేందుకు నిబంధనలు తెలుసుకోవడం కోసం ఐఓసి కార్యాలయం వద్దకు వచ్చిన అభ్యర్థులు, ప్రజాప్రతినిధులకు సౌకర్యాలు లేవని అసహనం వ్యక్తం చేశారు. చివరకు మీడియాను ఐఓసి బిల్డింగ్ వద్దకు రానివ్వకుండా 100 మీటర్ల దూరంలోనే ఉంచారు. ఎండలోనే నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. 100 మీటర్ల దూరంలో హెల్ప్ డెస్క్ అధికారిని నియమించి పూర్తి వివరాలు చెప్పాల్సిన ఆర్‌ఓ ఏలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రజా ప్రతినిధులు అధికారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్ర నిరసన వ్యక్తమౌవుతుంది. ఎన్నికల నిబంధన ప్రకారం ప్రతిదీ జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆర్‌ఓ ఏమాత్రం శ్రద్ధ వహించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఐఓసి కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో ఉన్న అభ్యర్థులు, నామినేషన్ పత్రాలు తీసుకునేవారు ఏం చేయాలో తెలియని పరిస్థితిలో నిరాశతో వెనుదిరిగి వెళ్లారు. అధికారుల తీరుపై రాజకీయ పార్టీల నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌ఓ సౌకర్యాలు కల్పించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

● కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-అక్కన్నపేట: కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ పార్లమెంటరీ సభ్యులు హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మండలం పరిధిలోని టేకుల తండా, మంచినీళ్ల బండ, మల్లంపల్లి, మోత్కుపల్లి, పెద్దతండా, పంజాగుట్టతండా గ్రామాలలో ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీ సోనియాగాంధీ నాయకత్వాన్ని బలపరిచి హుస్నాబాద్ నియోజవర్గంలో తమను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఒకేసారి రుణమాఫీ చేసి చూపిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ గతంలో కట్టిన ఇందిరమ్మ ఇండ్లు దర్శనమిస్తున్నాయని అదే కేసీఆర్ సర్కార్ హయాంలో డబుల్ బెడ్ రూమ్‌లు కట్టిస్తామని ఉత్త మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఐలయ్య, అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, జాగిరి రవీందర్, ప్రొఫెసర్ వీరన్న నాయక్, తిరుపతి నాయక్, రమేష్ నాయక్, గంధపు రమేష్, రమణాచారి, చంద్రయ్య, చింతల బాలరాజు, మేక రమేష్, రాంబాబు నాయక్, భాస్కర్ నాయక్, మోత్కులపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సారయ్య, అశోక్, శ్రీకాంత్, రావుల మహేష్, సురేష్, యాదగిరి, బాలకృష్ణ, పులి శంకర్, సాంబరాజు, రాజు, శ్రీను పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే ఓటు అంటూ గ్రామ ప్రజల తీర్మానం



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

నారాయణరావుపేట మండల పరిధిలోని బంజేరుపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ ప్రజలు హరీశ్‌రావుకే తమ ఓటు అని, బీఆర్ఎస్‌కి మద్దతు తెలుపుతూ సర్పంచ్ శంకర్ ఏకగ్రీవ తీర్మానాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు మంత్రి హరీష్ రావుతో సాధ్యమైందన్నారు. జాతీయ స్థాయిలో గ్రామం గుర్తింపు వచ్చిందంటే దానికి కారణం మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలతో గుర్తింపు లభించిందన్నారు.

డీవీ రావుకు మాణిక్ రావు థాక్రే ప్రశంస

● తెలంగాణ డేటా ఎంట్రీలో డీవీ రావు ఉత్తమ ప్రతిభ



నవతెలంగాణ-బెజ్జంకి

హైదరాబాద్ గాంధీ భవన్‌లో నిర్వహించిన తెలంగాణ మిషన్ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ డీవీ రావును తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ మాణిక్ రావు థాక్రే శుక్రవారం ప్రశంసించారు. తెలంగాణ డేటా ఎంట్రీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన డీవీ రావుకు ఏఐసీసీ ప్రశంసపత్రం మాణిక్ రావు థాక్రే అందజేశారు. ఏఐసీసీ నుంచి డీవీ రావు ఉత్తమ ప్రశంసపత్రం పొందడం హర్షనీయమని పలువురు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు అభినందనలు తెలిపారు.

యోగా పోటీలకు మర్పడగ విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-కొండపాక

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో ఇటీవల జరిగిన 67 వ రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో కొండపాక మండలం మర్పడగ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి యోగ పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీల్లో మర్పడగ పాఠశాల విద్యార్థులు నలుగురు పాల్గొనగా అందులో ఇద్దరు జాతీయస్థాయికి ఎంపికగా మరో ఇద్దరు విద్యార్థులు ఈవెంట్‌లో ద్వితీయ స్థానం పొందారు. అండర్ 17 గ్రూపులో బాలికల విభాగంలో వెన్నెల అనే విద్యార్థిని, అండర్ 17 బాలుర విభాగంలో దీపక్ అనే విద్యార్థి ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. అలాగే అండర్ 14 విభాగంలో భార్గవి, శ్రీవల్లి పోటీల్లో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం పొందారు. జాతీయస్థాయి పోటీలు నవంబర్ ఈ నెల 23 నుంచి 26 వరకు త్రిపుర రాష్ట్రంలో జరగనున్నాయి. యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే విధంగా శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు సతీష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైరయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

మేనిఫెస్టోల్లో వికలాంగుల సంక్షేమం మరిచిన రాజకీయ పార్టీలు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రాజకీయ పార్టీలు వాటి మేనిఫెస్టోల్లో వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించినాయని ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.బస్వరాజు పాటిల్ అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్పీఆర్డీ) నారాయణఖేడ్ నియోజకవర్గ కమిటీ సమావేశాన్ని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 43 లక్షల మంది ఉన్న వికలాంగుల సంక్షేమం పట్ల రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఎందుకు లేదని ప్రశ్నిం చారు. ఈ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ప్రకటించిన మేనిఫెస్టోలో ఆసరా పింఛన్లు తప్పా.. ఇతర ఏ అంశాలు లేవన్నారు. ఆసరా పింఛన్లు మాత్రమే వికలా ంగుల జీవితాలను మారుస్తాయా అని ప్రశ్నించారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా వికలాం గుల పెన్షన్‌ను పది వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ వికలాం గులకు స్వయం ఉపాధి కోసం పథకాలను ఎందుకు ప్రకటించలేదన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం వికలాంగుల చట్టాలను అమలు చేయడం లేదన్నారు. ఇప్పటివరకు దేశం లో అమలవుతున్న అనేక వికలాంగుల చట్టాలను రద్దు చేయ డానికి కేంద్రం కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా దేశభక్తి ఉద్యమాలను ఉధ తం చేస్తామన్నారు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీ లు మేనిఫెస్టోలను సవరించి.. వికలాంగుల సంక్షేమానికి ప్రత్యే క డిక్లరేషన్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ అసెం బ్లీ ఎన్నికల్లో బీజేపీ దాని మిత్రపక్షాలను ఓడించేందు కు వికలాంగులంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కార్యదర్శి బుక్క ఇస్మాయిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్‌రా వు, ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, లక్ష్మి, లక్ష్మణ్, తుకారాం, బా బునాయక్, నాయకులు రాజు, శంకర్‌నాయక్, బాబు నాయ క్, మల్లికార్జున్,రాజు,ఫర్జానా పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-పటాన్ చెరు

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ శుక్రవారం వెలువడిన నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్లు సమర్పించేందుకు వచ్చే అభ్యర్థులకు అవసరమైన వసతులు అన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. హెల్ప్ డెస్క్ ద్వారా సహాయం అందించాలని, అవసరమైన దరఖాస్తు ఫారాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా, నియమనిబంధనలు అన్ని అమలయ్యేలా చూడాలన్నారు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలను తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా సరిచూసుకోవాలని తెలిపారు. కలెక్టర్ తో పాటు పటాన్ చెరు రిటర్నింగ్ అధికారి దేవుజా, పటాన్ చెరు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, సీఐ లల్లూ నాయక్, ఉన్నారు.

జిల్లాలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

● కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీస్ కమిషనర్ శ్వేతా



నవతెలంగాణ-సిద్దిపట కలెక్టరేట్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లాలోని 4 నియోజకవర్గాలలో శాసనసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్, కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేతలు తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నామినేషన్ వేయడానికి చివరి తేది ఈ నెల 10 అని,13వ తేదీన నామినేషన్ల స్క్రూటినీ, 15వ తేదీన విత్ డ్రా, 30వ తేదీన పోలింగ్ జరుగుతుందని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. నామినేషన్ విత్ డ్రా అయిన తర్వాత రెండవ రాండమైజేషన్ నిర్వహించి ఉద్యోగులను ఈవీఎంలను కేటాయిస్తామన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ వేసిన అభ్యర్థి 24 గంటల్లోగా అఫిడవిట్‌ను అప్లోడ్ చేయాలని, సంబంధిత రిటర్నింగ్ అధికారి అఫిడవిట్‌ను నోటీస్ బోర్డ్‌పై ఉంచుతారని, అఫిడవిట్లో పోలీస్ కేసులు, కోర్టు శిక్షలు, ఆర్థిక పరిస్థితి, విద్యార్హతల వివరాలు తెలియజేస్తామన్నారు. ఓటర్స్ వారి వివరాలను తెలుసుకునేందుకు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని, ఈ టోల్ ఫ్రీ నెంబర్ 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. న్యూస్ పేపర్లు, టీవీలు, కేబుల్ ఛానల్స్, సోషల్ మీడియాలలో పొలిటికల్ అడ్వర్టైజ్మెంటుకు అనుమతికి మూడు రోజుల ముందు జిల్లా ఎంసీఎంసీ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత (ఐపీఎస్) మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నామినేషన్, ఎన్నికల ఎన్నికల సమయంలో తీసుకోవలసిన చర్యల గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కేంద్ర బలగాలకు అవగాహన కల్పించామన్నారు. ఎవరైనా ఎన్నికల నియమాలని ఉల్లంఘించినట్లయితే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నిబంధనల మేరకు పని చేయాలని



నవతెలంగాణ-సంగారెడ్డి

భారత ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు పని చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు కె పి. జయకర్, కె విజయ్ క్రిష్ణ వెలాన్ సూచించారు. శుక్రవారం జిల్లాకు చేరుకున్న వ్యయ పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి, మరియు కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్లు, ఆయా నోడల్ అధికారులు, సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీం తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే అధికారులు అందరూ నడుచుకోవాలని, ఎన్నికలు పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. ఆయా అధికారులు అందరూ తమ తమ విధులను బాధ్యతగా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పి పి టి ద్వారా జిల్లాలో గల మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాలు, ఓటర్ల సంఖ్య, ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేసిన నోడల్ అధికారుల వివరాలు, ఆయా కమిటీలు చేస్తున్న పనులు, ఇచ్చిన శిక్షణలు, చేసిన, చేస్తున్న స్వీప్ కార్యక్రమాలు, ఇప్పటివరకు సీజ్ చేసిన మద్యం, నగదు తదితరాల వివరాలను, నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైందని, తదితర వివరాలను వారికి వివరించారు. జిల్లా ఎస్పీ రూపేష్ ఎన్నికలకు అవసరమైన పోలీస్ ఫోర్స్, బందోబస్తు, జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు తదితరాలను వివరించారు. అనంతరం రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెంటర్ ను, సోషల్ మీడియా సెల్, ఎంసీసి, ఈ ఈ ఎం సి, సి విజిల్, జిల్లా గ్రీవెన్స్ సెల్ ను ఎన్నికల వ్యయ పరిశీలకులు కేపి జయకర్, కె . విజయ్ క్రిష్ణ వేలాన్ లు పరిశీలించారు. వ్యయ పరిశీలకుల వెంట జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, తదితరులు ఉ న్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

సీఐటీయూ మండల సహాయ కార్యదర్శి కొమురయ్య



నవ తెలంగాణ-కొండపాక

మండలంలో అనేక గ్రామాలలో వరి కోతలు మొదలుపెట్టి ఇప్పటికి 20 రోజులు అవుతున్నా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం చూస్తుంటే అనుమానస్పందంగా ఉందని సీఐటీయూ కొండపాక మండల సహాయ కార్యదర్శి బర్మ కొమురయ్య అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతులు వరి కోతలు కోసి 20 రోజులు అవుతుందని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ప్రైవేట్ వ్యాపారస్తులు వరి ధాన్యాన్ని తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దాంతో రైతులకు పెట్టిన పెట్టుబడి రాక ఆర్థిక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అన్నారు. చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు.

మృతుల కుటుంబాలకు సాయం

నవతెలంగాణ-మద్దూరు: మండలంలోని లద్నూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త భోగి వెంకట మల్లయ్య, దూల్మిట్ట, మండలంలోని బైరాన్ పల్లి, గ్రామానికి చెందిన చల్ల చంద్రారెడ్డిలు అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుల కుటుంబాలకు జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి వేరువేరుగా రూ.10 వేల ఆర్థిక సాయం పంపించడంతో బీఆర్ఎస్ నాయకులు మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

ప్రొఫెసర్ కోదండ రామ్‌ను కలిసిన నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్: తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంను గజ్వేల్ నేతలు శుక్రవారం కలిశారు. ఉమ్మడి మెదక్ జిలాలో ప్రస్తుత రాజకీయాలపై స్థానిక నాయకులతో ఆయన చర్చించారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో కలిసిన వారిలో గజ్వేల్ జన సమితి నాయకులు నిరుడు స్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, దినేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

బావానందపూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-మర్కుక్

దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలు పెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డిలు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని బావానందపూర్ గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గెలుపు ఎప్పుడో ఖాయమైందని, లక్ష మెజారిటే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ బీసీ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య, నాచారం మాజీ చైర్మన్ హరి పంతులు, బింగి లక్ష్మణ్ యాదవ్, సర్పంచులు నాగరాజు, నర్సింలు, గాయత్రి బాల్ నర్సయ్య, ఆయా శాఖల డైరెక్టర్లు రాందాస్ గౌడ్, ప్రవీణ్ చారి, సంతోష్ రెడ్డి, నాయకులు సాయిని మహేష్, మొర్సు కరుణాకర్ రెడ్డి, పాములపర్తి కరుణాకర్, బి.మహేష్ యాదవ్, సంతోష్ యాదవ్, సాయి కుమార్ గౌడ్, మహేందర్ రెడ్డి తదితరులున్నారు.

నేడు కోనాయిపల్లి రానున్న సీఎం కేసీఆర్

● ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ, ఏసీపీ



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని కోనాయిపల్లి గ్రామ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఎన్నికల నామినేషన్లు వేసే ముందు ప్రతిసారి కేసీఆర్ ఈ ఆలయంలో నామినేషన్ పత్రాలకు పూజలు చేయించడం అనవాయితీ కొనసాగిస్తున్నారు. స్వతహాగా దైవభక్తిను నమ్మే కేసీఆర్ తాను తలపెట్టిన కార్యక్రమానికి దైవానుగ్రహం తొడవ్వాలనే భావనతో ఏ ఎన్నికలైన సరే 38 ఏళ్లుగా కోనాయిపల్లి వేంకటేశ్వర ఆలయంలో పూజలు చేయిస్తున్నారు. 1985లో మొదటి సారి సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలుపొం దినప్పటి నుంచి 2018లో జరిగిన ఎన్నికల సమయంలో కోనాయిపల్లి వేకంటేశ్వరస్వామి దేవాలయంలో నామినేషన్ పత్రాలకు పూజలు నిర్వహించి నామినేషన్ వేశారు. ఈ సారి వరుస సభలు, ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో రా జశ్యామల యాగం నేపథ్యంలో కోనాయపల్లి వేంకటేశ్వర ఆలయంలో శని వా రం పూజలు చేయనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను అడిషనల్ ఎస్పీ, ఏసీపీ పరిశీలించారు. ఈనెల 9వ తేదీన గజ్వేల్‌తో పాటుగా కామారెడ్డిల్లో నామినేషన్లు వేయనున్నట్లు బీఆర్ఎస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు వెల్లడించారు

అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు

● మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్

నవతెలంగాణ-మర్కుక్: బీఆర్ఎస్ పార్టీ ప్రచార రథాన్ని మర్కుక్‌లో గురువారం అడ్డుకున్నారని సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు. శుక్రవారం మార్కుక్‌లో ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మర్కుక్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని అడ్డుకున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు రావడం బాధకరమన్నారు. 2018 ఎన్నికలలో మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన వీడియోను గురువారం మర్కుక్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార రథాన్ని అడ్డుకున్నట్లు సోషల్ మీడియాలో కథనాలు రావడం సిగ్గు చేటన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ మర్కుక్ గ్రామాధ్యక్షులు తడిసిన అజయ్ రెడ్డి, ఆత్మ కమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటకం ప్రవీణ్‌చారి, రజక సంఘం అధ్యక్షులు పాపోల్ల రాజు, బాబు, నాయకులు ర్యాకం స్వామి, నాగరాజు, భాస్కర్, కుమార్, స్వామి ఉన్నారు.

టాటా వారి వ్యాసరచన పోటీల్లో మల్లంపల్లి విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-అక్కన్నపేట: గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభ పాటలను వెలికి తీసేందుకు దేశంలోనే అతిపెద్ద సంస్థ అయిన టాటా వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మల్లంపల్లి విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. ఇట్టి విద్యార్థులకు పోటీల నిర్వహకులు కిరణ్ శుక్రవారం ప్రశంసా పత్రాలు అందించారు. అందులో కాదాసు అక్షిత, కనపర్తి సింధుజ, టేకుల సింధు ప్రియ, ద్యాగల సాహితీ, బబ్బురు రాంచరణ్, మహమ్మద్ మహమ్మూద్ అలీలు విజేతలుగా నిలిచారు. వీరిని శుక్రవారం ప్రశంస పత్రాలతో పాటు మెడల్స్ ప్రధానం చేశారు. గెలుపొందిన విద్యార్థులను మల్లంపల్లి గ్రామ సర్పంచ్ మార్క తిరుపతి గౌడ్ ఎంపీటీసీ వేముల శ్రీనివాస్ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ సూదుల సతీష్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు రంగా, సంబంధిత ఉపాధ్యాయులు కందుకూరి శ్రీనివాస్, కండెం శ్రీనివాస్, పంతులు నాయక్ జంగపల్లి వెంకట నరసయ్య అభినందించి హర్ష వ్యక్తం చేశారు.

నవతెలంగాణ

మండలాన్ని ఇచ్చిన కేసీఆర్‌ను గెలిపిద్దాం



నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి మండల పరిధిలోని బొబ్బాయి పల్లి రామనపల్లి గ్రామాలలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ మాట్లాడుతూ మతతత్వ బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దు అని అన్నారు తెలంగాణ పక్షపాతిగా నిలుస్తున్న సీఎం కెసిఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సభ్యుల ఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్ సర్పంచులు కొల శ్రీనివాస్ తాడెం దశరథం కిరణ్ కుమార్ చారి బచ్చలి మహిపాల్ కనకయ్య పావని కనకరాజ్ ఎంపీటీసీలు హరిత సంతోష్ రెడ్డి భూరమైన భూములు గౌడ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి ఆకుల భద్రప్ప తూ మహేందర్ ఆ ఐ లవ్లం శివ శివ

20వ వార్డులో ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 20 వ వార్డులో కౌన్సిలర్ లొంక రాజవ్వ లచ్చయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు.తెలంగాణ రాకముందు, తెలంగాణ వచ్చాక కేసీఆర్ పాలనలో దుబ్బాక నియోజకవర్గం చెందిన అభివృద్ధి పనుల్ని ప్రజలకు వివరించారు.

అభివృద్ధి ప్రదాత సతీష్ అన్నను గెలిపిద్దాం

- హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ప్రధాత ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించుకుందామని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని జిల్లాల గడ్డ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గ్రామాల అభివృద్ధి, బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజవర్గం అభివృద్ధితో ప్రజలు సంతోషంగా ఉన్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రజిని తిరుపతి రెడ్డి , బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వంగ వెంకట్రామిరెడ్డి , గ్రామ సర్పంచ్ లావుడ్యా స్వరూపలింగయ్య నాయక్ , బిఆర్ఎస్ నాయకులు సదర్ , కొండల్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

యువతి అదృశ్యం



నవతెలంగాణ-కొమురవెల్లి

ఇంటినుంచి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శుక్రవారం ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గోదల చంద్రయ్య కూతురు(23) చెప్పకుండా వెళ్లి తిరిగిరాలేదు. దీంతో బందువులు ఎంత వెతికినా ఆచూకీ అభించలేదు. యువతి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హరీశ్‌రావు మెజార్టీ కోసం ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-సిద్దిపేట

మున్సిపాలిటిలోని 5వ వార్డులో హరీశ్‌రావుకు 1,50,000 మెజార్టీ కోసం 100 ఓట్ల ఇన్చార్జిలతో ఇంటింటా ప్రచారం చేసినట్లు 5వ వార్డ్ కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ తెలిపారు. శుక్రవారం వార్డులోని ప్రతి ఇల్లు తిరుగుతూ మంత్రి హరీశ్ రావుకు ఓట్లు వేయాలని ఆయన అభ్యర్థించారు.

అల్పాహారంలో నాణ్యత కరువు



నవతెలంగాణ-దుబ్బాక

విద్యార్థుల ఆకలి తీర్చే సీఎం అల్పాహార కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు భీం.శేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. అల్పాహారాన్ని రుచి చూసి నాణ్యత కరువైందని అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

బందారంకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-కొండపాక: కొండపాక మండలం బందారం గ్రామ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ రాగల దుర్గయ్య ఆధ్వర్యంలో ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పలువురికి కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు . కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధర్ పాల్గొన్నారు.

సర్వీస్ రూల్స్‌కు వ్యతిరేకంగా ఇచ్చిన సర్క్యులర్‌ను రద్దు చేయాలి

- టీఎస్‌యుఈఈయు (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గోవర్ధన్

నవతెలంగాణ-సిద్దిపేట

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కొత్త రిక్రూట్ అయిన ఉద్యోగులకు ఏపీ ఎస్ ఇబి సర్వీస్ రూల్స్‌కు వ్యతిరేకంగా ఇచ్చిన సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని టీఎస్‌యుఈఈయు (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గోవర్ధన్ అధికారులను డిమాండ్ చేశారు. టీఎస్‌యుఈఈయు (సీఐటీయూ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్మిక కర్షక భవన్‌లో నూతన ఓ అండ్ ఎం ఉద్యోగుల సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థ లో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న జేఎల్ఎంలకు ప్రొహిబిషన్ పీరియడ్ పూర్తి అయిన వారికి ఇంక్రిమెంట్, ప్రమోషన్ విషయములో ట్రాన్స్ కో, డిస్కం లు అలస్యం చేయడం సరికాదన్నారు. జేఎల్ఎంలకు మళ్ళీ పోల్, టవర్ క్లంభింగ్ టెస్ట్ లు నిర్వహిస్తామని కొందరు అధికారులు గతములో రూల్స్ లేని సర్క్యులర్ జారిచేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. అర్టిసన్ ఉద్యోగులకు కన్వర్షన్ అవకాశము కల్పించాలని, అన్ మ్యాన్ వర్కర్స్ మరియు పిస్ రెట్ కార్మికులకు ఆర్టిసన్ లుగా గుర్తించాలని, అన్ని రకాల కార్మికులకు జిపిఎఫ్ అవకాశం కల్పించాలని కోరారు. ఈ డిమాండ్స్‌ను వెంటనే పరిష్కరించాలని లేనిచో



టీఎస్‌యుఈఈయు (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్పీడీసీఎల్ ప్రెసిడెంట్ చంద్రారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమ్ మధు, రాష్ట్ర సహాయ కార్యదర్శి సదకర్, జిల్లా అధ్యక్షుడు అశోక్, నాయకులు రవి, పర్శరాములు, కిరణ్, సుధాకర్, సురేష్, కర్ణకర్, జాకీర్, యాదగిరి, గిరి, భూపతి రాజులు పాల్గొన్నారు.

దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్న మోడీ



నవతెలంగాణ-వర్గల్: రాజకీయ లబ్దికోసం ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. శుక్రవారం నెంటూర్, సామలపల్లి, మైలారం, చౌదర్‌పల్లి, శేరిపల్లి, జబ్బాపూర్, మదారం, గిర్మాపూర్ తదితర గ్రామాలలో సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వెళ్తున్నప్పుడు తామంతా ముఖ్యమంత్రి వెంటే అని ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి 1.50.000 మెజార్టీ ఇస్తామన్నారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక రకాల సంక్షేమ ఫలాలను అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయిందన్నారు. విద్యా, వైద్యం, రవాణా, పారిశ్రామిక రంగాలలో సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించడంతో మంచి ఫలితాలు వస్తున్నట్లు వివరించారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి, జెడ్పిటిసి బాలు యాదవ్, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, వైస్ ఎంపీపీ బాల్రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సంతోష వెంకటేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దేవగనిక నాగరాజు, మాజీ జెడ్పిటిసి పోచయ్య, ఎంపీటీసీలు శ్యామల షాదుల్లాగౌడ్, సజనిత బిక్షపతి రెడ్డి, జయమ్మ భీరెడ్డి, సర్పంచ్లు మంజుల కృష్ణ, నారాయణ, లలిత శంకర్‌గౌడ్, గ్రామాల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, రాజు, నేతలు రాఘవరెడ్డి, మురళి గౌడ్ పాల్గొన్నారు .

ప్రతిపక్ష పార్టీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు



నవతెలంగాణ-మద్దూరు

ప్రతిపక్ష పార్టీలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని జనగామ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండలంలోని సలాక్ పూర్ ఎన్నికల ప్రచార సమన్వయ కమిటీ సమావేశం బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సంపత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలను నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎన్నికల ప్రచార సమన్వయ కమిటీ సభ్యులు ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి,వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, జనగామ నియోజకవర్గ మైనార్టీ ఇంచార్జ్ ఖాజా ఆరిఫ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీధర్ గౌడ్, నాయకులు పుట్ట వెంకటరమణారెడ్డి, సుర్ణ ఐలయ్య, శెట్టి ఐలయ్య, బర్రె కృష్ణారెడ్డి, కనకయ్య, రమేష్, రాజు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి



నవతెలంగాణ-జగదేవపూర్: కేసీఆర్‌తో మాత్రమే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదేవపూర్ ఇంచార్జ్ రాధాకృష్ణ శర్మ తెలిపారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపూర్, గోపాల్‌పూర్ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు పనిగట్ల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరు కేసీఆర్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. మనం ఓటు వేసేది రాష్ట్ర ముఖ్యమంత్రికి అన్న సంగతి మరిచిపోకూడదని గుర్తు చేశారు. మహిళ విభాగం మండల అధ్యక్షులు జగదేవపూర్ ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి కుంకుమ బొట్టు పెట్టి మహిళలకు కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. ప్రచారంలో ఎంపీపీ బాలేశం గౌడ్, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపీటీసీల ఫోరమ్ మం డల అధ్యక్షులు కావ్య దర్గయ్య, ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, మహిళా విభాగం మం డల అధ్యక్షులు కవిత శ్రీనివాస్ రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మ న్ ఉపేందర్ రెడ్డి, కొండపోచమ్మ ఆలయ చైర్మన్ శ్రీని వాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జగదేవపూర్ కర్ణాకర్, జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, సర్పంచ్ బాల్ లక్ష్మీ ఐలయ్య, లక్ష్మీ రమేష్, కనకయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్: దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిందని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ మండలంలోని కొనాపూర్, దాతార్‌పల్లి గ్రామలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెండే మధు ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికలవేళ అభివృద్ధిని సైతం అవహేళన చేస్తూ ప్రచారం చేస్తూ ప్రతిపక్ష పార్టీలు పబ్బం గడుపుతున్నాయన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత ప్రాంతంతో ప్రభుత్వాలు ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పలేని స్థితిలో ఇక్కడి నాయకులు ఉన్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గనికి రాష్ట్రంలో ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చి గజ్వేల్‌ను ఒక రోల్ మోడల్‌గా నిలిపరానన్నారు. దాసరి ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ పంగ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ జె.వెంకటేష్ గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపీపి కృష్ణా గౌడ్, సమన్వయ సమితి సభ్యులు చంద్రమోహన్ రెడ్డి,మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, వెంకట్ నర్సింహారెడ్డి, రఘుపతి రెడ్డి, బాస్కర్ రెడ్డి, నాయకులు రమేష్ గౌడ్, సర్పంచ్ తోట లక్ష్మణ్, ఎంపీటీసీ ఆంజనేయులు, సత్యానారాయణ, శివ కుమార్, మోహన్ బాబు పాల్గొన్నారు.



కేసీఆర్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-గజ్వేల్

ప్రజలు ప్రస్తుతం ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కే ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చైర్మెన్ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేస్తామని ముక్త కంఠంతో హామీ ఇస్తున్నారని ప్రతిపక్షాల మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. సీఎం కెసిఆర్ అందరికి మేలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలో నంబర్ వన్‌గా అవతరిస్తూ ప్రపంచం చూపు తెలంగాణ వైపు చూసే విధంగా కృషి చేస్తున్న సీఎం కెసిఆర్‌కు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

అధినేత షర్మిల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ-నంగునూరు: వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలంగాణాలో పోటీచేయమని ప్రకటించడం స్వాగతిస్తున్నామని వైయస్సార్ టీపీ నంగునూరు మండల కన్వీనర్ ఎం.డీ.ఇమ్రాన్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పెట్టిన పార్టీ వైఎస్సార్ తెలంగాణ పార్టీనేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాకుండా ఉండేందుకు ఎన్నికల్లో పోటీకీ దూరంగా ఉండాలని సూచించారన్నారు. పోటీలో ఉంటే ఓట్లు చీలిపోయి ఇప్పుడున్న అధికార పార్టీకి లాభం పొందుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ఓటు వేయాలని తెలిపారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి వైఎస్సార్ నాయకులు కృషి చేయాలన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన గజ్వేల్ ప్రజా ప్రతినిధులు



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్‌ను శుక్రవారం ఆయన వ్యవసాయ క్షేత్రంలో గజ్వేల్ ఎంపీపీ దాసరి అమరావతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దుబ్బాల అరుణ భూపాల్ రెడ్డి కలిశారు. సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో మూడు రోజులపాటు నిర్వహించిన రాజ్య శ్యామల యాగంలో చివరి రోజు గజ్వేల్ నియోజకవర్గం చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్‌ను కలిసిన పట్నం మాణిక్యం

నవతెలంగాణ-సంగారెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్‌చైర్మన్ పట్నం మాణిక్యం.. మంత్రి కేటీఆర్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి చింతా ప్రభాకర్ గెలుపు కోసం మంత్రి పలు సలహా, సూచనలు చేశారు.పార్టీలో మాణిక్య ంకు మంచి భవిష్యత్ ఉంటుందని.. త్వరలో తీపి కబురు వింటారని తెలియజేశారు. వారితోపాటు ఎర్రోళ్ల శ్రీనివాస్, చింతా ప్రభాకర్ బుచ్చి రెడ్డి ఉన్నారు.

నేడు జిన్నారంలో నందీశ్వర్ గౌడ్ ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం

పటాన్చెరు నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అబ్యర్థి నందీ శ్వర్ గౌడ్ జిన్నారం మండలంలో నేడు(శనివారం) ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నట్టు సోలక్పల్లి బీజేపీ నేత జగన్ రెడ్డి తెలిపారు. మండల పరిధి లోని జిన్నారం, పెద్దమ్మగూడెం, జగంపేట, మంగంపేట్, ఉట్ల, దాదిగూడెం, సోలపల్లి, రాళ్లకత్వ, రాళ్లకత్వ తాండ, ఇమామ్ నగర్, శివానగర్, అండూర్ గ్రామాల్లో నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టండి

- కాంగ్రెస్ ను నమ్మి మోసపోకండి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మరోమారు ప్రజలు పట్టం కట్టాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవినీతికి చిరునామాగా నిలిచిన కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలన్నారు. పటాన్‌చెరు పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. జిన్నారం మండలం మంగంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రూపేరావు శ్రీనివాస్, సత్యనారాయణ, రాములు, శివకుమార్, మురళిదాసు, కృష్ణ, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఇక్రిశాట్ కాలనీకి చెందిన ఎంఎం రెడ్డి, మహేందర్ రెడ్డి, కృష్ణ, సీతారాం నాయక్, కిషోర్ కుమార్, వర కుమార్, ప్రశాంత్ రెడ్డి, రమేష్, నగేష్, తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 50 ఏళ్ల పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ఏ పథకం ప్రవేశపెట్టిన అవినీతికి చిరునామాగా నిలుస్తూ ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కాబట్టి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మంగంపేట గ్రామ సర్పంచ్ ప్రశాంతి నరేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేష్, రామచంద్రరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్-జోగిపేట మున్సిపాల్టీ పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి, అందోల్ ఎన్నికల ఇంచార్జ్ ఫారుక్ హుస్సేన్‌లతో కలిసి శుక్రవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందోల్‌లోని 5,6,7 వ వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, ఆత్మగౌరవ కమిటీ అధ్యక్షులు వీరభద్రరావు, ఆందోల్-జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మెన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ప్రవీణ సంతోష్, షకీల్, వినోద్‌రెడ్డి, గోపాల్, లక్ష్మణ్, శివ, సత్యం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సామర్థ్యాలు పరీక్షించేందుకు స్టేట్ ఎడ్యుకేషనల్ పరీక్షలు



నవతెలంగాణ-మునిపల్లి

విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పరీక్షించేందుకు స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే సీస్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని లింగంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అమీనోద్దీన్ అన్నారు. విద్యార్థుల్లో సామర్థ్యాలు పరీక్షించి ఫలితాలకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేపట్టే ఉద్దేశంతో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాలలో సీస్ పరీక్షను శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు మల్లేశం, ఇర్ఫాన్ అబీబ్, యూనుస్ అహ్మద్, ప్రదీప్ కుమార్, యాదగిరి పరీక్ష నిర్వాహకులు శివ, వినయ్ పాల్గొన్నారు.



గణేష్ గడ్డ సిద్ధిగణపతి హుండీ లెక్కింపు

- 69 రోజులకు రూ.18,39,614 ఆదాయం
- అన్నదానం హుండీకి రూ.1,04,336

నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలో గల గణేష్ గడ్డలో స్వయంభుగా వెలసిన సిద్ధి గణపతి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగా రావు, ఈవో మోహన్ రెడ్డిల సమక్షంలో నిర్వహించారు. 69 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.18,39,614, అన్నదానం హుండీ ఆదాయం రూ.1,04,336 భక్తులు కానుకల రూపంలో వచ్చినట్టు ఆలయ ఈఓ మోహన్ రెడ్డి తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని దేవాలయ అభివృద్ధికి ఖర్చు చేస్తున్నామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

సంక్షేమంలో 'ఎరుకల'కు ప్రాధాన్యత



నవతెలంగాణ-పటాన్‌చెరు

సంక్షేమ పథకాల అమలులో ఎరుకల కులస్తులకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరులో శుక్రవారం ఏర్పాటు చేసిన ఎరుకల సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే జిఎంఆర్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాములు మాట్లాడుతూ.. ఎరుకల కులస్తుల సంక్షేమా నికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేయడంతో పాటు, పదవుల్లో తగిన న్యాయం చేస్తున్నారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పటాన్చెరు అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజయానికి ఏకగ్రీవ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలో ఎరుకల కులస్తుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎరుకల కులస్తుల తగిన ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం సభ్యులు కులస్తులు పాల్గొన్నారు.

కందిలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-కంది

మండల కేంద్రంలోని చిమ్నపూర్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ నిర్మల జయ ప్రకాష్‌రెడ్డి, రఘు గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, మోతిలాల్ మండలాధ్యక్షులు, చిమ్నపూర్ సర్పంచ్ ప్రమీల ప్రకాష్, నాయకులు బుజంగ రెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేష్‌గౌడ్, క్రిష్ణగౌడ్,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-కంది

మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి సారిక శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని, దళార ులను నమ్మి మోసపోవద్దన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203, బీ కామన్ గ్రేడ్ రూ.2183 మద్దతు ధరను ప్రభుత్వం కల్పిస్తున్నదన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసా య మండల విస్తరణ అధికారి క్రిష్ణ వేణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరాలని బెదిరింపులు



నవతెలంగాణ-కొండాపూర్

బీఆర్ఎస్‌లో చేరకుంటే కేసులు పెడతామని బెదిరించి తనకు గులాబి కండువా కప్పారని అశోక్ గౌడ్ అనే వ్యక్తి ఆరోపించాడు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ యువ నాయకులు కొందరు తనను బెదిరింపులకు గురి చేసి ఆ పార్టీ కండువా వేశారన్నారు. కాగా ఎన్ని బెదిరింపులకు గురి చేసినా తాను మాత్రం కాంగ్రెస్ పార్టీ వీడి రాలేనన్నారు. ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోనే కొనసాగుతానన్నారు.

సంగారెడ్డి బీజేపీ అభ్యర్థిగా పరిశీలనలో దయాకర్‌రెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి నియోజక వర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా కలబ్‌గుర్ దయాకర్‌రెడ్డి పేరును పార్టీ అధిష్టానం పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. అందులో రెండు స్థానాలు రిజర్వ్‌డ్ కాగా మిగతా ఎనిమిది జనరల్ స్థానాలు. అయితే ఈ ఎనిమిదింటిలో ఐదు స్థానాలను బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకు కేటాయించారు. దుబ్బాక జనరల్ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావుకి వెలుమ సామాజిక వర్గానికి కేటాయించారు. మిగతా రెండు స్థానా లు సిద్దిపేట్, సంగారెడ్డి నియోజకవర్గ స్థానానికి అభ్యర్థులను ప్రకటించలేదు. ఇందులో సంగారెడ్డి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే, కాంగ్రె స్ పార్టీ అభ్యర్థి జగ్గారెడ్డిని ఢీ కొట్టాలంటే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన దయాకర్‌రెడ్డికి టికె ట్టు కేటాయించాలని పార్టీ ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. కాగా యువ నాయకుడు, హైకోర్టు న్యాయవాదిగా ఉన్న దయాకర్ రెడ్డి.. గతేడాది మునుగోడులో జరిగిన బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో బీజేపీ లో చేరారు. నాటినుంచి పార్టీ తలపెట్టిన కార్యక్ర మాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. గతేడాది బీజేపీ తలపెట్టిన ప్రజాగోష బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి నియోజక వర్గంలోని ప్రత గ్రామంలో తన సొంత డబ్బు ఖర్చు పెట్టి.. పార్టీ జెండా దిమ్మెలను నిర్మించి జెండా ఎగరవేశారు. యువతలో మంచి ఫాలోయింగ్‌తో పాటు, ఆర్థికంగా కూడా మంచిగా ఉండడంతో ఆయనకే టిక్కెట్ కేటాయించడానికి పార్టీ మొగ్గు చూపుతున్నట్టు సమాచారం.



కోదండరాంను కలిసిన మాజీ ఎంపీ పొన్నం

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్.. టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాంను శుక్రవారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని పొన్నం ప్రభాకర్ కోరారు.



అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రాలపై దాడులు

- 9పెద్దవి, 14 చిన్న సిలిండర్లు స్వాధీనం
- ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-పటాన్‌చెరు

జిల్లా సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీం జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయి తనిఖీలు చేపడుతున్నది. అందులో భాగంగా విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని రుద్రారంలో అక్రమంగా నిర్వహిస్తున్న గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రాలపై శుక్రవారం దాడులు నిర్వహించారు. అక్రమంగా ఫిల్లింగ్ చేస్తున్న ఖాళీ ఫుల్ సిలిండర్లను స్వాధీనపరుచుకున్నారు. హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ ఫుల్ -04, ఖాళీవి -01, ఇండియన్ గ్యాస్ సిలిండర్ ఖాళీవి -04, చిన్న సిలిండర్ -14, రీఫిలింగ్ పైప్స్ -03, వేయింగ్ మిషన్స్ -03 స్వాధీనం పర్చుకున్నారు. మహమ్మద్ రషీద్, మహమ్మద్ లతీఫ్‌లను అదుపులోకి తీసుకొని పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిదిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన మహిళలు, నాయకులు ఎమ్మెల్యే జగ్గారెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేండ్లలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని, కెజి టు పిజి ఉచిత విద్య, కాంట్రాక్ట్ వ్యవస్థ పోలే, దళితులకు మూడెకరాల భూమి లాంటి ఎన్నో హామీలు గాలికి వదిలేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీల హామీని పక్కాగా అమలు చేస్తామన్నారు. కాబట్టి అందరూ చేయి గుర్తుకే ఓటేసి తనను మరోమారు అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలో చేరిన వారిలో పంచాయతీ సభ్యులు సాగర్‌రెడ్డి, చంద్రయ్య,జంబు, అశోక్, నాయకులు సంజీవరెడ్డి, మాణిక్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి,ఎల్లారెడ్డి, మహిళలు సిద్దమ్మ, సునంద ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, నర్సింహారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆందోల్ నియోజకవర్గంలో తొలి నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ నియోజకవర్గానికి మొదటి రోజు ఒక నామినేషన్ దాఖలైంది. అందోల్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రేగోడ్ మండలం మర్పల్లికి చెందిన లిగైని క్రిష్ణ నామినేషన్ పత్రాలు సమర్పించి నట్టు రిటర్నింగ్ అధికారి పాండు తెలిపారు.

తెలంగాణ ద్రోహి జగ్గారెడ్డి

- కాంగ్రెస్, బీజేపీ ముసుగులో తెలంగాణ ద్రోహులు ఒక్కటయ్యారు
- ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-సంగారెడ్డి

జగ్గారెడ్డి తెలంగాణ ద్రోహి అని, కాంగ్రెస్, బీజేపీ ముసుగులో తెలంగాణ ద్రోహులు ఒకటయ్యారని ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సంగారెడ్డి పట్టణంలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో సంగారెడ్డి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గ్రంథాలయ చైర్మెన్ నరహరిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల మీటింగ్ వచ్చినంత మంది కూడా.. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సమావేశానికి రాలేదని ఎద్దేవా చేశారు. ఇక్కడ ఉన్నది అసలైన సిసలైన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ఉద్యమకారులు, కుటుంబ సభ్యులు మాత్రమేనని.. వీరంతా బ కార్యరంగంలో దిగితే జగ్గారెడ్డి గాలిలో కొట్టుకపోతారన్నారు. సంగారెడ్డి అభివృద్ధికి ముందుకు సాగాలంటే గులాబీ జెండా ఎగరాలన్నారు. ప్రతీ కార్యకర్త, నాయకుడు 28 రోజులు కష్టపడి.. తామే ఎమ్మెల్యే అభ్యర్థిగా అనుకొని పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యం బాగాలేకున్నా ప్రజాసేవ చేసిన చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యకర్తలు అభిమానులు దొరకడం నా అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు.



ప్రాణం పోయే వరకు వారితోనే ఉంటానన్నారు. ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరిస్తానన్నారు. మీరే నా బలం.. బలగం, నా ఆరోగ్యం.. నా నమ్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల శ్రీనివాస్, టీఎన్.జీఓల సంఘం మాజీ అధ్యక్షుడు రాజేందర్, బీఆర్ఎస్ సంగారెడ్డి కన్వీనర్, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మానిక్యం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నంహరిరెడ్డి, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ, డాక్టర్ శ్రీహరి, వైస్ చైర్ పర్సన్ లతా విజయేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఎన్నికల పాత్ర చాలా గొప్పది



నవతెలంగాణ-మెదక్

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా గొప్పవి అని.. ఎన్నికలు ప్రశాంతంగా జరపాలని వ్యయ పరిశీలకుడు సంజయ్ కుమార్ అన్నారు. ఎన్నికల నియమావళిలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షాతో కలిసి శుక్రవారం ఆయన మాట్లాడారు. ఫ్లయింగ్ సర్విలియాన్స్, స్టాటస్టిక్ సెర్విలియాన్స్, వీడియో సర్విలీయన్స్, వీడియో వ్యూవింగ్ (ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి, వీఎస్టీ, వివిటి టీమ్ లు) వివిధ టీమ్ ల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మెదక్ లో 6టీమ్‌లు, నర్సాపూర్ లో 6టీమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి అనుమతి తోనే ప్రచార సామాగ్రి రవాణా చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కొత్తగా జీరో అకౌంట్ ఓపెన్ చేయాలని, అధికారులు ఏదైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. అభ్యర్థి ఎలాంటి ఖర్చు అయినా నమోదు చేయాలని, వీడియో కెమెరాలో రికార్డ్ చేయాలన్నారు. ప్రతి సంఘటనను వీడియో కెమెరాలో రికార్డ్ చేయాలని, సీజ్ చేసే ప్రతి వస్తువును సరైనదా లేదా అని సరిచూసుకోవాలని, సీజ్ అయిన వస్తువులను ఈసీఐ ధరలతో సరి చూడాలన్నారు. ఓటర్ కు ఎలాంటి సమస్య రాకుండా చూడాలని, అధికారులు ఓటర్లతో ఎటువంటి వాదనలు చేయాకుడదన్నారు. వివిధ రకాల టీమ్ లు అన్ని ప్రతి రోజు ప్రజా సమావేశాలను గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ రమేష్, ఎన్నికల సిబ్బంది టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

మీడియా సెంటర్ పరిశీలన..

కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎంసీఎంసీ మీడియా సెంటర్‌ను కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి సంజయ్‌కుమార్ సందర్శించారు. జిల్లాలో చెక్ పోస్టుల వద్ద ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల రికార్డింగ్ పనితీరును పరిశీలించారు. సి విజిల్ లో వచ్చిన పిర్యాదులు, వాటి పరిష్కారాలు, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి టీమ్ పనితీరు, మీడియాలో వచ్చే వార్తలు, పేడ్ న్యూస్, పత్రికాప్రకటనలు, ఎలక్ట్రానిక్ మీడియా రికార్డింగ్ పనితీరును జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరంలో గ్రీవెన్స్ నోడల్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, ఎల్డిఎం, అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలో ఉన్న బ్యాంక్ అకౌంట్ సమాచారం, ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బు జమైన వారి అకౌంట్ సమాచారం, వాటి వివరాలు, జిఎస్టీ ఆకౌంట్ లా వివరాలు, ఇప్పటివరకు సీజ్ అయినా డబ్బు, మద్యం, నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

గొల్ల కురుమల అభ్యున్నతికే గొర్రెల పంపిణీ

- గొల్ల కురుమల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ-రాయికోడ్

గొల్ల కురుమల అభ్యున్నతికి, ఆర్థికంగా ఎదగడానికే గొర్రెల పంపిణీ పథకానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. రాయికోడ్ మండలంలోని నాగ్వార్ చౌరస్తాలో గల పట్లోళ్ల ఫంక్షన్ హల్‌లో గొల్ల కురుమల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కులవృత్తులను ప్రోత్సహించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. గొర్రెల పంపిణీ మొదటి విడత గ్రాండ్ సక్సెస్ అయిందని, కరోనా పరిస్థితిల వల్ల రెండో విడత గొర్రెల పంపిణీ ఆలస్యం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ తర్వాత అర్హులం దరికీ రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో నాలుగువేల గొర్రెల పంపిణీ రెండు వేల యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఎన్నికలు అయిపో యిన వెంటనే అన్ని ఒకేసారి ఇప్పిస్తానని మాట ఇచ్చారు. ఇన్నాళ్లు అండగా ఉన్నారు.. ఇకపై కూడా అండగా ఉంటా రని ఆశిస్తున్నానన్నారు. అనంతరం బీఆర్ఎస్ మేనిఫెస్టో గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ ఇంచార్జి ఎమ్మెల్యే ఫారూఖ్ హుస్సేన్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతి స్వామి, స్థానిక జెడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్, మునిపల్లి జెడ్పీటీసీ పైతర మీనాక్షి సాయి కుమార్, జోగిపేట మున్సి పల్ చైర్మెన్ మల్లయ్య కురుమ, మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ సిద్దన్న పాటిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వరాజు పాటిల్, ప్రధాన కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభమైన ఇర్ఫాని దర్గా ఉత్సవాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలో ఇర్ఫాని దర్గా ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఇర్ఫాని దర్గా కమిటీ నిర్వాహకులు సజ్జాద నషీన్ (పీఠాధిపతి) హకిమ్ ఉమర్ బిన్ అహ్మద్, భక్తులు జామీయ మజీద్.. జిల్లా జైలు దగ్గర నుంచి సంగారెడ్డి ప్రధాన రహదారుల గుండా గంధం ఊరేగింపును దర్గా వరకు నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

'ఢిల్లీ మహాధర్నా'లో సంగారెడ్డి టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

నవతెలంగాణ-సంగారెడ్డి

సీపీఎస్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని, అసంబద్ధమైన నూతన విద్యా విధానం 20-20ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో శుక్రవారం చేపట్టిన మహాధర్నాలో టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్‌యూ టీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఏ ఉద్యోగి కోరుకోని ఎన్‌పీఎస్(నేషనల్ పెన్షన్ పథకం)ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు అమలు చేస్తున్నా యి? దాని ద్వారా ఎవరికి లబ్ది చేకూరు తున్నది? అని ప్రశ్నించారు. సీపీఎస్ ద్వారా కేవలం కార్పొరేట్ కంపెనీలకు నష్టాలను పూడ్చుకోవడం కోసం ఉపయోగపడు తున్నదని, వారికి మరిన్ని సొమ్ములు దోచిపెట్టడానికే ఈ విధానం తీసుకువచ్చారని దుయ్యబట్టారు. విద్యారంగంలో కార్పొరేటీకరణ, కాషాయీకరణ, కేంద్రీకరణ, ప్రైవేటీకరణ కోసమే నూతన విద్యా విధానం 20-20ని తీసుకువచ్చి బలవంతంగా అన్ని రాష్ట్రాల మీద, దేశ చిన్నారుల మీద రుద్దుతున్నారన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన అంశాలను రాబోయే తరాలకి ఎక్కించడానికి ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీని ద్వారా పేద పిల్లలు విద్యకు దూరమయ్యే ప్రమా దం ఉన్నదన్నారు. వెంటనే నూతన విద్యా విధానం ను రద్దు చేసి కొత్త కమిటీ వేయాలని, ప్రజాస్వామ్యయుతంగా రిపోర్ట్ రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా నాయకులు జ్యోతి లింగం, అంజయ్య విష్ణు, హనుమాన్లు, రాములు, నాగమణి, కృష్ణ,పూలమ్మ చంద్రశేఖర్, సౌభాగ్య ,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి ,గాంధీనగర్ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను శుక్రవారం ఎంఈఓ దేశీరెడ్డి సందర్శించారు. పాఠశాలలోనే సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. తోటపల్లి ప్రభుత్వ పాఠశాలలో 40 మందికి పైగా విద్యార్థులు ఉన్న ఉపాధ్యాయులు లేరని సర్పంచ్ పోలవేణి లతా సంపత్ దృష్టికి తీసుకెళ్లారు. మా పాఠశాలలో ఉపాధ్యాయులను పెంచాలని, లేకుంటే ప్రైవేట్ పాఠశాల వెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నారు.

జిల్లా సీనియర్ బేస్‌బాల్ ఎంపికలు

నవతెలంగాణ-గజ్వేల్



సిద్దిపేట జిల్లాస్థాయి సీనియర్ స్త్రీ, పురుషుల బేస్ బాల్ ఎంపికలు గజ్వేల్ లోని మహతి విధ్యనికేతన్ హై స్కూల్‌లో నిర్వహిస్తున్నారని జిల్లా బేస్ బాల్ ప్రసిడెంట్ నిమ్మ రంగారెడి తెలిపారు. ఎంపికలకు వచ్చే క్రీడాకారులు ఆధార్‌కార్డ్ తీసుకొని రావాలని, ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 10,11,12 తేదీల్లో నిర్మల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.మరిన్ని వివరాలకు స్థానిక పీఈటీలు లు విజయ్ కుమార్, శ్రీ కుమార్, తిరుపతి లను 9515032639 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రేటరీ మధు యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరి ప్రవీణ్ గౌడ్ తెలిపారు.

రైతులు దళారులను ఆశ్రయించవద్దు

నవతెలంగాణ-మిరు దొడ్డి



రైతులు దళారులను ఆశ్రయించవద్దని ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని, వాటిని సధ్వినియోగం చేసుకోవాలని ఏపీఎం కృష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని ధర్మారం గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కృష్ణారెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ రైతులు ధాన్యం వ్యవసాయ పొలాల వద్ద ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2203, బీ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2183 కేటాయించారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ ప్రభాకర్, ఏఈఓ నిర్మల, సత్తిరెడ్డి పద్మ పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని సీఐ జాన్ రెడ్డి తెలిపారు. నవంబర్ 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశానుసారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ, అక్కారం, శ్రీగిరిపల్లిలో సీఐ జాన్ రెడ్డి, అదనపు సీఐ రంగకృష్ణ, కేంద్ర బలగాల అధికారులు, పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శుక్రవారం శాంతిభద్రతలు, ఓటు హక్కు విలువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ జాన్‌రెడ్డి మాట్లాడుతూ ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మీకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామన్నారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాలుపడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100, డయల్ 100 కాల్ చేయాలని చేసి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శంకర్, పార్శారములు, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

గుండె పోటుతో ఎంపిటీసి భర్త మృతి



సంతాపం వ్యక్తం చేసిన మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-చిన్నకోదూరు

మండలంలోని ఇబ్రహీంనగర్ గ్రామ మాజీ సర్పంచ్, ప్రస్తుత ఎంపీటీసీ సభ్యురాలు మందపల్లి జ్యోతి భర్త చంద్రం(40) గురువారం అర్ధరాత్రి గుండె పోటుతో మృతి చెందారు. చంద్రం మరణం పట్ల మంత్రి హరీశ్ రావు సంతాపం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం, పార్టీకి, ప్రజా సేవకు నిరంతరం కష్టపడిన వ్యక్తి మరణం తనను ఎంతగానో కలిచి వేసిందన్నారు. ప్రజలతో స్నేహభావంగా, చిరునవ్వుతో పలకరించే చంద్రం మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు. చంద్రం కుటుంబానికి అండగా ఉంటానని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

అసెంబ్లీ స్థానానికి రెండు నామినేషన్ దాఖలు

నవ తెలంగాణ-గజ్వేల్



ఈనెల 30న జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ దాఖలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు రాజన్, సుమన్ నామినేషన్ దాఖలు చేసినట్లు గజ్వేల్ ఎన్నికల అధికారి బన్సీలాల్ తెలిపారు. ప్రతిరోజు మూడు గంటల తర్వాత నామినేషన్ వేసిన అభ్యర్థుల వివరాలు ప్రకటిస్తామన్నారు.

సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలి

డివైఎస్ఓ నాగేందర్

నవతెలంగాణ-సిద్ది పేట



సైక్లింగ్ క్రీడాకారులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని డివైఎస్ఓ నాగేందర్ సూచించారు. ఖేలో ఇండియా సైక్లింగ్ సెంటర్‌లో కొత్తగా వచ్చిన సైకిల్ లను, హెల్మెట్లను, సైక్లింగ్ క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత తమదని, మీరు మాత్రం బాగా క్రీడల్లో రాణించి సిద్దిపేటకు మెడల్స్ తీసుకురావాలని కోరారు. పీడీ సుజాత మాట్లాడుతూ మంచి కోచ్ ఉన్నారని బాగా శిక్షణ పొంది జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలన్నారు. వార్డెన్ సత్యనారాయణ మాట్లాడుతూ క్రమశిక్షణతో శిక్షణ తీసుకొని, మీకు ఇస్తున్న సైకిళ్లను ఉపయోగించుకొని బాగా శిక్షణ పొందాలన్నారు. కోచ్ సంజీవ్ మాట్లాడుతూ క్రీడాకారుల కోసం అడగగానే సైకిలు అందించిన డివైఎస్ఓకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుల తల్లిదండ్రులు శ్రీనగర్, శ్రీనివాస్, బాపురెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కే ముదిరాజ్‌ల మద్దతు

రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ ఛైర్మెన్ పిట్టల రవీందర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కే హుస్నాబాద్ నియోజకవర్గ ముదిరాజ్‌ల మద్దతు ఉంటుందని రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ ఛైర్మెన్ పిట్టల రవీందర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లో ముదిరాజ్‌ల నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ ఛైర్మెన్ పిట్టల రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్, మత్స్యకారులకు చెరువులపై పూర్తి హక్కులు కల్పించి అన్ని విధాల అండగా నిలిచిందని, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ముదిరాజ్‌ల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. చెరువుల పై విధించిన పన్ను రద్దు చేయించిందన్నారు. ఈ కార్యక్రమంలో చోప్పరి శ్రీనివాస్, పెండ్యాల ఐలయ్య, పొన్నబోయిన శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, భాషవేని రాజయ్య, సుతారి కనకరాజు, వేముల శ్రీనివాస్, కాశబోయిన యాదగిరి, అన్నబోయిన బిక్షపతి, పొన్నం మల్లయ్య, పేసరు రాజయ్య, పోలు ప్రవీణ్, పెసరు రాజేశం, గంగాదరి రాజయ్య, యామ రాము పాల్గొన్నారు.

ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-అక్కన్నపేట



ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలం పరిధిలోని టేకుల తండా, మంచినీళ్ల బండ, మల్లంపల్లి, మోత్కుపల్లి, పెద్ద తండా, పంజాగుట్ట తండా గ్రామాలలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ నాయకత్వాన్ని బలపరిచి హుస్నాబాద్ నియోజక వర్గంలో తమను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 500కే గ్యాస్ సిలిండర్, పెన్షన్ల పెంపు, మహిళలకు చేయూత, ఇండ్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం, రెండు లక్షల రైతు రుణమాఫీ ఇలా అనేక రకమైన సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఐలయ్య, అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, జాగిరి రవీందర్, ప్రొఫెసర్ వీరన్న నాయక్, యూత్ అధ్యక్షులు దాము, మునిరాజ్, తిరుపతి నాయక్, రమేష్ నాయక్, గంధపు రమేష్, రమణాచారి, చంద్రయ్య, చింతల బాలరాజు, మేక రమేష్, రాంబాబు నాయక్, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

జిన్నింగ్ మిల్లులను సందర్శించిన మార్కెటింగ్ సంచాలకులు

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్‌లోని శ్రీ బాలాజీ కాటన్ ఇండస్ట్రీస్, ఎస్ఆర్ఆర్ ఇండస్ట్రీస్ జిన్నింగ్ మిల్లులను శుక్రవారం ప్రాంతీయ మార్కెటింగ్ సంచాలకులు హైదరాబాద్ ఇఫ్టేకార్ నజీబ్ సందర్శించి పత్తి కొనుగోళ్లను ధరలు పరిశీలించారు. హుస్నాబాద్ పరిధిలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులకు సూచించారు. తేమను పరిశీలించి అధిక ధరలు ఇవ్వాలని మిల్లు యాజమాన్యానికి తెలిపారు . ధరలు తక్కువైతే సీసీఐ కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉండాలన్నారు. ఆయనతోపాటు జిల్లా మార్కెటింగ్ అధికారి కె. నాగరాజు , సీసీఐ కాటన్ కొనుగోలు అధికారి పంకజ్ మార్కెట్ కార్యదర్శి సృజన్ బాబు పాల్గొన్నారు.

పల్లా ఎన్నికల ప్రచార పాటల సీడీ ఆవిష్కరణ

నవ తెలంగాణ-మద్దూరు



జనగామ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ మద్దూరు ఎంపీపీ బద్దెపడగా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన ఎన్నికల ప్రచార పాటల సీడీని గురువారం రాత్రి జనగామలో పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నట్లు, జనగామ గడ్డపై మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయ మన్నారు. ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ వైస్ చైర్మన్ ఎర్రి రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుళ్ళ ఆనందం, ఓయూ జేఏసీ నాయకులు జంగిటి కమలాకర్, మండల నాయకుడు డాకూరి తిరుపతి రెడ్డి, శేవల్ల కృష్ణ,సోషల్ మీడియా ఇంచార్జ్‌లు మాచర్ల రఘు, పాకాల కిరణ్ కుమార్ పాల్గొన్నారు

ఎన్నికల వ్యయ పరిశీలకులను కలిసిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధరణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు జిల్లాకు విచ్చేసిన నియోజకవర్గాల వ్యయపరిశీలకులు ఎ.వెంకదేష్ బాబు, వివేక్ కూమార్ సిన్హా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ గురించి కలెక్టర్ వారికి వివరించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా జిల్లా అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని వివరించారు.

కారుకు ఓటు వేయకపోతే పింఛన్ కట్ చేస్తారట



నవతెలంగాణ-దౌల్తాబాద్

కారుకు ఓటు వేయక పోతే పింఛన్ రాదు అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని దుబ్బాక అభ్యర్థి ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లేశం పల్లి శౌరిపూర్ గ్రామాలలో ప్రచారంలో భాగంగా ఆయన మాటాడుతూ కారుకు ఓటు ఓటు వేయకపోతే ఏ విధంగా పెన్షన్ కట్ చేస్తారని ఆయన ప్రశ్నించారు గత రెండున్నర సంవత్సరాల క్రితం కమలానికి ఓటు వేస్తే మల్లేశంపల్లి, దుబ్బాకలో ఎంతమంది అర్హులకు పెన్షన్ కట్ అయిందని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. అదే విధంగా దుబ్బాక ఉప ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటు వేసి అసెంబ్లీకి పంపితే మీ బిడ్డగా అసెంబ్లీలో దుబ్బాక గొంతును వినిపించానన్నారు. గజ్వేల్ సిద్దిపేట సిరిసిల్ల ప్రాంతాల మాదిరిగా దుబ్బాకకు ఎందుకు నిధులు కేటాయించలేదని అసెంబ్లీలో అడిగినందుకు మైక్‌ను కట్ చేసిన విషయం మీ అందరికీ తెలిసిందేనన్నారు. దౌల్తాబాద్ మండలంలో బీసీ బందు కేవలం బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే ఇచ్చారని, గ్రామస్థాయి కార్యకర్తలను మరిచిపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోతరాజు కిషన్, ఉపాధ్యక్షులు గడ్డమీద స్వామి, సర్పంచులు సురేందర్ రెడ్డి, పంచమి స్వామి, మాజీ సర్పంచులు రామస్వామిగౌడ్, రోశయ్య, నాయకులు నర్సింలు, భూపాల్ రెడ్డి, లక్ష్మణ్, రమేష్ గౌడ్ సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ స్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన గండిపల్లి మాజీ సర్పంచ్



నవతెలంగాణ-అక్కన్నపేట

గండిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ నూకల రజిత సారయ్య కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కార్ గ్రామానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఈయనతో పాటు శ్రీనివాస్ బీఆర్ఎస్ మహిళా నాయకురాలు బైరగోని సుజాత, బీఆర్ఎస్ వార్డ్ కోమల రఘు, బానోత్ సంతోష్, ఎరాబోతు ఆనందం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వడితం రమేష్, చౌదరి రమేష్, గూళ్ల సత్తయ్య, బంధారం రమేష్, ఎండి సయ్యద్, భీమా నాయక్ బానోత్, గూళ్ల నాగయ్య పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహణ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

మండల పరిధిలోని హసన్ మీరాపూర్, అప్పన పల్లి, పెద్ద గుండవెల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రధాన కూడలి వద్ద కేంద్ర బలగాల అధికారులు వారీ సిబ్బందితో కలిసి పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని, ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు ప్రశాంతమైన వాతవరణంలో ఓటు వేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని, మద్యం, డబ్బులకు ఆకర్షితులు కాకుండా స్వచ్ఛందంగా నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని సూచించారు. ఎవరైనా బెదిరింపులకు పాలుపడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు గానీ, పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 లేదా డయల్ 100 కాల్ చేయాలన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌లకు గుణపాఠం చెప్పాలి

నవతెలంగాణ-మిరు దొడ్డి

బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ఎంపీపీ గజ్జల సాయిలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ పోలీసు రాజులు సర్పంచ్ సిద్ది భారతి భూపతి గౌడ్‌లు అన్నారు. మిరుదొడ్డి మండలం చెప్యాల, మల్లుపల్లి గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసే నాయకులకు ఓటుతో గుణపాఠం చెప్పాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, లక్ష్మి యదగిరి, ఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, బాపురెడ్డి, మల్లేశం గౌడ్, శివ సత్యనారాయణ, లింగం పాల్గొన్నారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించి అభివృద్ధికి సహకరించాలి

రైతు బంధు సమితి చైర్మన్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-చేర్యాల : నిరంతరం కేసిఆర్ పక్కన ఉండే పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి జనగామ ప్రాంత అభివృద్ధికి ప్రజలు సహకరించాలని రైతు బంధు సమితి చైర్మన్ తాటికొండ రాజయ్య అన్నారు. చేర్యాల పట్టణంలోని పలు వార్డులలో శుక్రవారం జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి తరుపున ఆయన కుటుంబ సభ్యులతో కలిసి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రైతుబంధు సమితి చైర్మన్ తాటికొండ రాజయ్య ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల శ్రీరాములు, చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఏఎంసి చైర్మన్, వైస్ చైర్మన్ సుంకరి మల్లేశం, పుర్మ వెంకట్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ ము స్త్యాల కిష్టయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, పట్టణ అధ్యక్షులు అనంతుల మల్లేశం, ఎం.నాగేశ్వరరావు, యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తాటికొండ సదానందం పాల్గొన్నారు.

ఆలోచించుకొని ఓటు వేయాలి

నవతెలంగాణ-చేర్యాల



అమలు కాని హామిలిచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా ఇచ్చిన హామీలను అమలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలోప్రజలు ఆలోచించుకొని ఓటు వేయాలని జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. చేర్యాల మండల పరిధిలోని కడవేర్గు, పోతిరెడ్డిపల్లి ,పెద్దరాజు పేట, శభాష్ గూడెం గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ప్రజలు డప్పు చప్పుళ్లతో, మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిచి జనగామ ప్రాంత యువకులకు ఎలాంటి ఉద్యోగ అవకశాలు కల్పించలేదని ఆరోపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి స్తానికుడైన తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ గిరి కొండల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, మాజీ జెడ్పిటీసీ కొమ్ము నర్సింగరావు, పీఏసీఎస్ డైరెక్టర్లు కొమ్ము రవి, ఉడుముల బాల్ రెడ్డి, కౌన్సిలర్, చెవిటి లింగం, సీనియర్ నాయకులు ఉడుముల భాస్కర్ రెడ్డి, ముస్త్యాల యాదగిరి, మంజ మల్లేశం, వెలుగల దుర్గయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు





నవతెలంగాణ-చిలిపిచేడ్

ఎన్నికల ప్రచారం వేళా చిలిపిచేడ్ బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బె తగిలిందని చెప్పవచ్చు.ఎన్నో ఏళ్లుగా బీఆర్ఎస్ పార్టీకి సేవలు చేసిన చిలిపిచేడ్ మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు శుక్రవారం మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి,ఉపాధ్యక్షుడు పాండరి ఆధ్వర్యంలో మండల మాజీ జడ్పీటీసీ శేషసాయి రెడ్డి,సుహాసినీ రెడ్డి బలపరిచిన కార్యకర్తలు నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. చిలిపిచేడ్ మాజీ జడ్పీటీసీ శేషసాయి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలిచాక రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు సుహాసినీ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చేయడానికే కాంగ్రెస్‌లో చేరామన్నారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ దుర్మార్గుడి పాలన అంతమొదించి కాంగ్రెస్ పాలన తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులూ తార విష్ణువర్ధన్ రెడ్డి,శంకర్ రెడ్డి,మంతూరి మల్లేశం,బెస్త సుధాకర్,శశికాంత్,టేకుల బుచ్చిరెడ్డి,ఎంకే విట్టల్,సూర్యాపేట శ్రీనివాస్ రెడ్డి,గ్యాలబోయిన నర్సింలు,చిట్కుల్ మాజీ సర్పంచ్ భూమయ్య,రిటైయిడ్ ఎస్ఐ సర్కార్ నర్సన్న,గనోరే నగేష్,మేకల రవి,వెల్దుర్తి ఎంపీపీ నరేందర్ రెడ్డి,చిలిపిచేడ్ గ్రామా అధ్యక్షుడు నర్సింలు,భగవంత్ రెడ్డి,చింతల సంతోష్,దొబ్బల రాజు,శారిగారి మల్లేశం,తదితరులు పాల్గొన్నారు..

నవతెలంగాణ-చేర్యాల

జనగామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో టీసీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో శుక్రవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో పలువురు నాయకులు చేరగా వారికి రేవంత్ రెడ్డి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. చేరిన వారిలో మాజీ ఎంపీపీ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, చేర్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి, పీఏసీఎస్ రేబర్తి సొసైటీ మాజీ చైర్మన్ కామిడీ రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ సందిటి లక్ష్మి రెడ్డి, ఎండీ లాల్, బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి, జేఏసీ నాయకులు గద్దల మహేందర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు జడ్పీటీసీ గిరికొండల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ యాదగిరి, అడ్వకేట్ ఆలేటి సిద్దిరాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, శేఖర్ పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-కొండపాక : కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామంలో సర్పంచ్ కందూరి కనకవ్వ ఐలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్ మెడిసిటీ ఆసుపత్రికి చెందిన వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని 90 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 35 మందిని ఆసుపత్రికి రిఫర్ చేశారు. డాక్టర్లు కుశాల్ రెడ్డి, సంతోష్, నిశాంత్, సుధాకర్, శేఖర్, నవీన్ పాల్గొన్నారు.

సతీష్ కుమార్ దే విజయం

నవతెలంగాణ-అక్కన్నపేట : హుస్నాబాద్ నియోజకవర్గం లో ముచ్చటగా మూడోసారి శాసనసభ్యులు సతీష్ కుమార్ గెలుపుతో గులాబీ జెండా ఎగరడం ఖాయమని అక్కన్నపేట ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలు నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం జడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీ పెసరు సాంబరాజుతో కలిసి ఇంటింటికి కేసీఆర్ సర్కార్ అమలు చేసిన సంక్షేమ పథకాల తీరుపై ప్రజలకు వివరించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడు జరిగిన విధంగా అభివృద్ధి జరిగినా విషయాన్ని ప్రజలు మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మాజీ జడ్పిటిసి బీలు నాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కందుల రామిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నక్కరాజు, మాజీ ఉపసర్పంచ్ గుండేటి సారయ్య, వేల్పుల సంపత్, అంకుష్ శ్రీకాంత్ తోపాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాహనం తనిఖీ

నవతెలంగాణ-తొగుట : ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఎమ్మెల్యే వాహనాన్ని తొగుట ఎస్సై బీ.లింగం, సర్వేలేన్స్ టీం అధికారులతో కలిసి తనిఖీ చేశారు. శుక్రవారం మండలం వెంకటరావుపేట వద్ద ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద నియోజకవర్గ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే మిరుదొడ్డి వైపు వెళ్తుండగా అధికారులు తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సిబ్బంది, సర్వేలేన్స్ టీం, పోలీసు సిబ్బంది ఉన్నారు.

బీఆర్ఎస్ విజయానికి యువత కృషి చేయాలి

నవతెలంగాణ-కోహెడ



యువత బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు సైనికుల్లా పనిచేయాలని ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దెవేందర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో యువత అధ్యక్షుడు జాలిగాం శంకర్ ఆధ్వర్యంలో యూత్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలన్నారు. నిత్యం అందుబాటులో ఉంటూ గడప గడపకు వెళ్లి బీఆర్ఎస్ గెలుపునకు యువత ముఖ్య పాత్ర పోషించాలన్నారు. అనంతరం షేర్ బజార్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖదీర్, వైస్ ఎంపీపీ, కన్వీనర్ తడకల రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మయ్య, ఉపసర్పంచ్ యాద అశోక్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యాక్షుడు తిప్పారపు నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేల్పుల శంకర్, గ్రామశాఖ అధ్యక్షుడు పెసరు సుధాకర్, బస్వరాజు రాకేష్, ముంజ కుమార్, వేముల రమేష్, జాలిగాం రాజు, బస్వరాజు రాజశేఖర్, బబ్బురు శ్రీనివాస్, సంధానీ, మధూకర్, వేల్పుల మహేష్‌బాబు, తాడెం మహేష్, ఆవేజ్, శంఖం రాజేష్, అనిల్, నాగరాజు, గడ్డం మహేష్, రాకేష్, కుమార్, రమేష్, సంపత్, అరవింద్, రాజేశం, రవి , జెట్టి ప్రశాంత్, రాకేష్, మంద అజయ్, మంద సంపత్, వేల్పుల జాను, దానబోయిన సాగర్, శ్రీను, వేల్పుల నారాయణ తదితరులున్నారు.

బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఎన్నికల సమయంలో ప్రజలు మాయమాటలు చెప్పే నాయకులకు ఓటు వేసి మోసపోవద్దని, మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డితోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమని దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకులు రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, కడతల రవీందర్ రెడ్డి అన్నారు.వచ్చే ఎన్నికల్లో మూడోసారి కేసిఆర్ సర్కార్‌కి పట్టం కట్టాలని దుబ్బాక మండలం పెద్ద చీకోడ్, ఆకారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, బీఅర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలతో పాటు మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ థౌడా శ్రీనివాస్, మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్, సద్ది రాజిరెడ్డి కొంగరి రాజయ్య, ఎంపిటిసి రామ్ రెడ్డి, బిఆర్ఎస్ యువ నాయకులు శివకుమార్, కుంచం రవీందర్, బోదాస్ నాగరాజు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సబ్బండ వర్గాలకు అభివృద్ధి

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సబ్బండ వర్గాలకు అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. శుక్రవారం నారాయణరావుపేట మండల పరిధిలోని జక్కాపూర్ గ్రామంలో వంద మంది దళితు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిని పూజల హరికృష్ణ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జక్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ హయాంలో ఏడు ఎకలరాల భూమిని పట్టాలతో సహా ఇండ్ల స్థలాలు కేటాయించి ఆ స్థలాల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందన్నారు. అదేవిధంగా భూమి లేని నిరుపేదలైన ఎస్సై, ఎస్టీ, బీసీలకు భూమి పట్టాలు అందించిందని, ఏ గ్రామంలో ఏ మూలన చూసిన ఇందిరమ్మ గృహాలే కనిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బర్మ రామచంద్రము, అర్బన్ అధ్యక్షులు భిక్షపతి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు చింతల రాజ్ వీర్, మండల నాయకులు అశోక్, పల్లె శ్రీనివాస్, కనకయ్య, మల్లికార్జున్, శరబందు, చంద్రం, రాములు, పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-దుబ్బాక : మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక పట్టణ కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కేసీఆర్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు. కేసీఆర్ హయాంలోనే దుబ్బాకలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి నిరుపేదలైన లబ్ధిదారులకు అందించారన్నారు. కౌన్సిలర్లు నిమ్మ రజిత, బట్టు యాదమ్మ, పులిగారి కల్పన, దేవుని లలిత, ఆస సులోచన, పల్లె మీన, గంట్యాల వీణ పలువురున్నారు.

వాహన తనిఖీల్లో పట్టుబడిన రూ.28.50 లక్షలు

నవతెలంగాణ-బెజ్జంకి

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా చేపట్టిన వాహన తనిఖీల్లో ఎలాంటి అధారాలు లేని రూ.28.50 లక్షల నగదు పట్టుబడ్డాయని ఎస్సై నరేందర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో ముగ్గురు వ్యక్తులు కార్లలో వెళ్తుండగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. పట్టుబడిన నగదును స్వాధీనం చేసుకుని మానకొండూర్ నియోజకవర్గ ఎన్నికల తనిఖీ అధికారులకు అందజేసినట్టు ఎస్ఐ తెలిపారు. తనిఖీల్లో పోలీసులు కనుకయ్య, బాలరాజు,రవి, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

ఇండియన్ నావిలో నవభారత్ విద్యార్థి ఉద్యోగం

విద్యార్థిని అభినందించిన ఎంఈఓ

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో చదివిన 2020-2021 బ్యాచ్ ఎస్ఎస్సి విద్యార్థి బద్దిపడగ మహేశ్వర్ రెడ్డి సీనియర్ సెకండరీ రిక్రూట్‌లో ఇండియన్ నావీలో ఉద్యోగం సాధించారు. శుక్రవారం మహేశ్వర్ రెడ్డిని హుస్నాబాద్ ఎంఈఓ దేశీరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ గంగారవేణి రవీందర్ పాఠశాల డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్ అభినందించారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ని గెలిపించండి

నవతెలంగాణ జగదేవపూర్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ని గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి నర్సారెడ్డి అన్నారు. మండలం పరిధిలోని కొండపోచమ్మ ఆలయంలో ఆయన శుక్రవారం ఉదయం పూజలు నిర్వహించారు. అనంతరం జంగంరెడ్డిపల్లి, అంతాయాగూడ, తిగుల్ నర్సాపూర్, చాట్లపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా గజ్వేల్ ప్రాంతం నష్టపోయిందని, అనేక మంది రైతులు జాగాలు భూములను కోల్పోయారన్నారు. కాలువల పేరుతో అనేక మంది రైతుల పొట్ట కొట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఎంపిటిసిలు మహేందర్ రెడ్డి, మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.